


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 61, పేజీలు - 08

శనివారం, జూన్ 29, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## పార్లమెంట్‌లో నీట్ వివాదంపై రగడ

**- చర్చకు విపక్షాల డిమాండ్**

**- సోమవారానికి వాయిదా పడ్డ లోక్‌సభ**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** నీట్ వ్యవహారం పార్లమెంట్‌ని కుదిపేస్తోంది. లోక్‌సభలో ఈ వివాదంపై చర్చకు విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే కాసేపు సభలో గందరగోళం నెలకొంది. సభా వేదికగా మోదీ ప్రభుత్వం విద్యార్థులను ఉద్దేశించి ఓ ప్రకటన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. తక్షణమే చర్చ జరగాలని పట్టుబట్టారు. అయితే రాష్ట్రపతి ధన్యవాద తీర్మానం తరవాత చర్చిద్దామని స్పీకర్ ఓం బిర్లా సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. కానీ వెంటనే చర్చ జరగాల్సిందే అని విపక్షాలు తేల్చి చెప్పాయి. ఈ వివాదంపై చర్చించేందుకు తాము సిద్ధంగానే ఉన్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లోని వైఫల్యాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరముందని విపక్షాలు చెబుతున్నాయి. ఇప్పటికే విపక్షాలు ఈ వ్యవహారంపై స్పీకర్‌కి 22 నోటీసులిచ్చాయి. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విద్యార్థుల భవిష్యత్ ఏంటని ప్రశ్నించారు. ప్రశాంతంగా చర్చించాల్సిన

6లో ▶

## కేబినెట్ విస్తరణకు బ్రేక్

**- రేవంత్‌కు ఇష్టం లేదా.? హైకమాండ్ ఒప్పుకోలేదా.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మంత్రి వర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి. కేవలం పన్నెండు మంది మంత్రులు మాత్రమే ఉన్నారు. కీలక మంత్రిత్వ శాఖలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరే ఉన్నాయి. అంతే కాదు పదేళ్లుగా పార్టీ కోసం పోరాడి ఎమ్మెల్యేలుగా గెలిచిన సీనియర్ నేతలు మంత్రి పదవుల కోసం ఆరాటంగా ఎదురు చూస్తున్నారు. ఇలాంటి వారందరికీ పార్టీ అధినాయకత్వం లోక్ సభ ఎన్నికల డెడ్ లైన్ పెట్టింది. మంచి ఫలితాలు సాధిస్తే మంత్రివర్గంలో చోటు కల్పిస్తామని ఆశ కల్పించారు. దీంతో అందరూ శ్రమపడ్డారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయితే అభ్యర్థిగా రేవంత్ రెడ్డి సన్నిహితుడుగా పేరు తెచ్చుకున్న సామల కిరణ్ కుమార్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చినా దగ్గరుండి గెలిపించుకుని వచ్చారు. మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని ఆయన గట్టిగా పట్టుబడుతున్నారు. ఇలాంటి ఆశావహులంతా ఆశగా ఎదురు చూస్తున్న వేళ రేవంత్ రెడ్డి ఢిల్లీలో అసలు విషయం చల్లగా చెప్పారు. అసలు మంత్రివర్గంలో ఖాళీలు లేవని తేల్చేశారు. ఇలా ఎందుకు చెప్పాల్సి వచ్చిందన్నదానిపై ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే విస్తృత చర్చ జరుగుతోంది.

### తెలంగాణ కేబినెట్‌లో ఆరు ఖాళీలు

తెలంగాణలో మొత్తం శాసనసభ్యుల సంఖ్య 119. ఇందులో పదిహేను శాతం మందికి మాత్రమే మంత్రులుగా ఉండేందుకు అవకాశం ఉంది. అంటే ముఖ్యమంత్రి సహా పద్దెనిమిది మంది మంత్రులకు అవకాశం ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మరో పదకొండు మంది ప్రమాణం చేశారు. అంటే పన్నెండు మంది ప్రమాణం చేశారు. మరో ఆరు ఖాళీలు ఉన్నాయి. సామాజికవర్గాల ప్రకారం చూస్తే పన్నెండు మందిలో ముఖ్యమంత్రితో సహా నలుగురు రెడ్లకు చోటు లభించింది. మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పదవులు పొందారు. ఎస్సీల్లో మాల సామాజిక వర్గానికి చెందిన భట్టి విక్రమార్కకు డిప్యూటీ పదవి లభించింది. మరో మాదిగ సామాజిక వర్గానికి చెందిన దామోదర రాజనర్సింహాకు మంత్రి లభించింది. ఎస్టీల్లో ఆదివాసీ వర్గం నుంచి సీనియర్ అయిన ధనసరి అనసూయ అలియాస్ సీతక్కకు కేబినెట్‌లో చోటు లభించింది. బీసీల్లో గౌడ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్, పద్మశాలి వర్గానికి చెందిన కొండా సురేఖకు చోటు దక్కింది. బ్రాహ్మణ సామాజికవర్గం నుంచి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కమ్మ సామాజికవర్గం నుంచి తుమ్మల నాగేశ్వరరావు, వెలమ సామాజిక వర్గం నుంచి జూపల్లి కృష్ణారావు ప్రమాణస్వీకారం చేశారు. మంత్రివర్గంలో ఆరుగురు ఓసీలు ఉంటే బీసీలు ఇద్దరు, ఎస్సీలు ఇద్దరు, గిరిజనులు ఒకరు ఉన్నారు.

### పలు ఉమ్మడి జిల్లాలకు లభించని ప్రాతినిధ్యం

మంత్రి పదవులు ప్రతి జిల్లాకు ఉండేలా చూసుకుంటారు. తెలంగాణలో జిల్లాలు ఎక్కువ కాబట్టి ఉమ్మడి జిల్లాలకు అయినా కనీసం ఒక్కరైనా మంత్రి పదవి ఉండేల

6లో ▶

## సీఎం చంద్రబాబుతో తెలంగాణ గవర్నర్ భేటీ

**- విభజన సమస్యలు, పెండింగ్ అంశాలపై చర్చ?**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్ శుక్రవారం భేటీ అయ్యారు. ఉండవల్లిలోని ఆయన నివాసానికి వచ్చిన గవర్నర్‌కు చంద్రబాబు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురూ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు, పెండింగ్ అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. వీరి భేటీకి ముందు మంత్రి నారా లోకేశ్ గవర్నర్‌కు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అంతకుముందు గన్నవరం విమానాశ్రయం చేరుకున్న గవర్నర్‌కు విమానాశ్రయంలో అధికారులు ఘన స్వాగతం

6లో ▶

## కాంగ్రెస్ బీఫాంపై పోటీ చేసిన వారికి మాత్రమే కేబినెట్లో అవకాశం

**- ఢిల్లీలో మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి**

**- జులై 7న పీసీసీ చీఫ్‌గా పదవీ కాలం ముగియనుందన్న రేవంత్ రెడ్డి**

**- తెలంగాణలో కరెంట్ కోతలు లేవు, అంతరాయాలు మాత్రమే ఉన్నాయన్న సీఎం**

**- రుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేస్తామని వెల్లడి**



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ బీఫాంపై పోటీ చేసిన వారికే కేబినెట్లో అవకాశం ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణకు రూ.7 లక్షల కోట్ల అప్పులు అయ్యాయన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పోస్టింగ్స్‌లో తాము రూల్స్‌ను బ్రేక్ చేయదల్చుకోలేదని స్పష్టం చేశారు. టీపీసీసీ చీఫ్‌గా తాను రెండు కీలక ఎన్నికలను పూర్తి చేశానన్నారు. రెండింట్లోనూ మంచి ఫలితాలను సాధించినట్లు చెప్పారు. పీసీసీ అధ్యక్షుడిగా తన పదవీకాలం జులై 7న పూర్తి కానుందన్నారు. పీసీసీ చీఫ్ పదవితో పాటు కేబినెట్‌లోకి ఎవరిని తీసుకోవాలనే నిర్ణయాలు ఒకేసారి ఫైనల్ అవుతాయన్నారు. తెలంగాణలో ఎలాంటి కరెంట్ కోతలు ఉండవని హామీ ఇచ్చారు. పంపిణీలో మాత్రం అంతరాయాలు ఉన్నట్లు చెప్పారు. మహిళలకు ఉచిత పథకంతో ఆర్టీసీ గాడిన పడిందన్నారు.

### కేసీఆర్ చేసిన తప్పులు

కేసీఆర్ చేసిన తప్పులు తాము చేయబోమని తెలిపారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పోస్టింగ్స్ లో రూల్స్ ను బ్రేక్

6లో ▶

## ఏపీలో ఐపీఎస్‌ల బదిలీలు





**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఉన్నతాధికారుల బదిలీలను బాగా చేపడుతోంది. తాజాగా మరోసారి ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ముగ్గురు సీనియర్ ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ శుక్రవారం (జూన్ 28) సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఏపీఎస్పీ బెటాలియన్ అదనపు డీజీ అతుల్ సింగ్‌ను ఏసీబీ డీజీగా

6లో ▶

## రివర్స్ టెండర్ల డ్రామానే పోలవరానికి శాపం

**- శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు**

- ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం
- మూడు వారాల వ్యవధిలో 7 అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేస్తామని ఇటీవల ప్రకటన
- శుక్రవారం తొలి శ్వేతపత్రం విడుదల
- పోలవరంపై వాస్తవాలను ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నం చేస్తున్నామన్న సీఎం చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆరు వందల కోట్లు మిగిల్చానని చెప్పి వేల కోట్లకుపైగా నష్టాన్ని మిగిల్చారు. దీనికి ఎవర్ని బాధ్యులను చేద్దామని పోలవరం విషయంలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీకి జీవనాడిగా చంద్రబాబు చెబుతున్న పోలవరం ప్రాజెక్ట్ కు సంబంధించిన వైట్ పేపర్ ను చంద్రబాబునాయుడు ప్రకటించారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పోలవరం పనులు ఒక యజ్ఞంలా సాగాయన్నారు. అప్పట్లో ఉన్న సమస్యలను, సవాళ్లను అధిగమించి మరీ ముందుకు వెళ్లామని ఒక్క రోజులోనే స్పిల్ ఛానల్‌లో 32,215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేశామన్నారు. నాటి ప్రభుత్వం గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అటు హెడ్ వర్క్‌ల పనులు చేస్తూనే ఎగువ, దిగువ కాఫర్ కాఫర్ డ్యాంల నిర్మాణం పనులు పూర్తి చేశామని గుర్తు చేశారు. ప్రాజెక్టులో కీలకమైన డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని రికార్డు సమయంలో 414 రోజుల్లో పూర్తి చేశామని అంత వేగంగా పనులు జరిగితే గత ఐదేళ్లలో అంతా రివర్స్

6లో ▶

## గిదో లెక్కన నాకు

**- పార్టీని వీడి దొంగలతో కలిసే వారి గురించి బాధలేదన్న కేసీఆర్**

**- రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన పార్టీని వదిలి వెళ్లిపోయారని మండిపాటు**

**- కార్యకర్తల నుంచే మంచి నాయకుడిని తయారు చేస్తానని వ్యాఖ్య**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి వరుసగా షాకులు తగులుతున్నాయి. ఒక్కొక్కరిగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. మొన్న పోచారం, నిన్న సంజయ్ కుమార్, కొత్తగా కాలే యాదయ్య కాంగ్రెస్ కండువా కప్పుకోగా ఈ పరిణామాలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీని వీడి దొంగలతో కలిసే వాళ్ల గురించి బాధలేదని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తమకు ఇది ఒక లెక్కనా అన్నారు. కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల నుంచి వందలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేసీఆర్ పార్టీయే నాయకులను తయారు చేస్తుంది తప్ప, నాయకులు పార్టీని ప్రభావితం చేయలేరని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. అప్పుడైనా ఇప్పుడైనా నాయకులను తయారు చేసుకుంది పార్టీనే అని మెరికల్లాంటి యువ నేతలను పార్టీ సృష్టిస్తుందని తెలిపారు. రెట్టించిన ఉత్సాహంతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేద్దామని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ శ్రేణులకు ప్రస్తుత పరిస్థితులు ఒక లెక్క కాదని ఒకరు పోతే 10 మంది నాయకులను పార్టీ తీర్చిదిద్దుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఆత్మను అర్థం చేసుకునే సత్తా బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని కేసీఆర్ తెలిపారు. కొన్ని సార్లు అబద్ధపు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోతారని మొన్నటి ఎన్నికల్లో అదే జరిగిందన్నారు. తాము

6లో ▶

## బీజేపీ ఓడిన చోట అధిష్ఠానం ఆరా

**- స్పెషల్ ఆపరేషన్ స్టార్ట్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చెందిన నియోజకవర్గాలపై బీజేపీ అధిష్టానం ఆపరేషన్ మొదలుపెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపలేకపోయిన పార్లమెంట్ సత్తచాటుతామని అధిష్టానం పార్టీ నేతలు అనుకున్నారు. కానీ వారి అంచనాలు తలకిందులయ్యాయి. వరంగల్ పార్లమెంటు విజయం ఆశలు పెట్టుకున్నారు. 40 సంవత్సరాల చరిత్రను తిరగరాస్తామనుకున్నారు. విజయం సాధ్యం కాకపోవడంతో ఓటమి పై జాతీయ అధిష్టానంకు చెందిన పెద్దలు ఆరాతీశారట.రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో

6లో ▶

## విద్యుత్ కమిషన్ రద్దు పిటిషన్‌పై తీర్పు రిజర్వ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జస్టిస్ నరసింహారెడ్డి నేతృత్వంలో ఏర్పాటయిన విద్యుత్ కమిషన్ చట్ట విరుద్ధమంటూ హైకోర్టులో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. కేసీఆర్ పిటిషన్‌కు విచారణ అర్హత ఉందా లేదా అనే దానిపై వాదనలు ముగిశాయి. అనంతరం కేసీఆర్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ చేసినట్లు హైకోర్టు ప్రకటించింది. సోమవారంలోపు తీర్పు వెల్లడించే అవకాశం ఉంది.

### పిటిషన్ విచారణర్హతపైనే వాదనలు

కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను

6లో ▶

## షాద్‌నగర్ గ్లాస్ పరిశ్రమలో భారీ పేలుడు

**- ఆరుగురు మృతి, చెల్లాచెదురుగా మృతదేహాలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రంగారెడ్డి జిల్లాలోని షాద్‌నగర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. షాద్ నగర్ లోని సౌత్ గ్లాస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో కంప్రెసర్ పేలిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరికొంత మందికి తీవ్రగాయాల అయ్యాయి. అగ్ని మాపక సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. షాద్‌నగర్ సౌత్ గ్లాస్ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల

6లో ▶

## కారు దిగిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

**- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కాలె యాదయ్య**

**- చేవెళ్ల నుంచి 268 ఓట్ల మెజార్టీతో గెలిచిన కాలె యాదయ్య**

**- ఇప్పటి వరకు కాంగ్రెస్‌లో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలు**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్‌కు మరో పెద్ద షాక్ తగిలింది. గులాబీ పార్టీలోని ఒక్కొక్కరు పార్టీ ఫిరాయిస్తున్నారు. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్‌లో

6లో ▶

# వైసీపీకి కమెడియన్ అలీ రాజీనామా

- రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించిన కమెడియన్ అలీ
- ఓ వీడియో సందేశం విడుదల
- ఇక నుంచి తాను ఏ పార్టీకీ చెందిన మనిషిని కాదని వెల్లడి
- ఓ కామన్ మేన్ గా ఉంటానని స్పష్టీకరణ
- సినిమాలపైనే దృష్టి కేంద్రీకరిస్తానని వివరణ

**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీలో మరో వికెట్ పడింది. కమెడియన్ అలీ వైసీపీకి రాజీనామా చేశారు. ఈ విషయాన్ని ఓ వీడియో ద్వారా తెలియజేశారు. టాలీవుడ్ సీనియర్ కమెడియన్ అలీ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. తాను ఇప్పుడు ఏ పార్టీకీ చెందినవాడ్ని కాదని స్పష్టం చేశారు. ఇక నుంచి తాను ఒక కామన్ మేన్ అని తెలిపారు. ఇప్పటి నుంచి సినిమాలు చేసుకుంటానని వెల్లడించారు."నాడు పెద్దాయన డాక్టర్ డి.రామానాయుడు కోసం నేను రాజకీయాల్లోకి అడుగుపెట్టాను. బాలనటుడిగా అనేక సినిమాలు చేసిన తర్వాత, ఒక వయసు వచ్చిన నేపథ్యంలో, ప్రేమఖైదీ చిత్రం ద్వారా అవకాశం ఇచ్చి నన్ను నటుడుగా నిలబెట్టిన వ్యక్తి నిర్మాత రామానాయుడు. చైల్డ్ ఆర్టిస్ట్ గా గుర్తింపు పొందిన తర్వాత, ప్రేమఖైదీ చిత్రంతో నా కెరీర్ లో మరో అధ్యాయం మొదలైంది. రామానాయుడు బాపట్ల నుంచి ఎంపీగా పోటీ చేస్తూ నువ్వు కూడా రావాలి రా అనడంతో ఆనాడు ఆయన కోసం రాజకీయాల్లోకి అడుగుపెట్టాను. మీ కోసం తప్పకుండా వస్తాను గురువు గారూ! మీ సినిమా ప్రేమ ఖైదీ తర్వాతే మళ్లీ ఒక ఆర్టిస్ట్ గా మరో మెట్టుకు ఎదిగాను మీ కోసం తప్పకుండా వస్తాను అని చెప్పి టీడీపీ హయాంలో రాజకీయాల్లోకి వెళ్లాను. దాదాపు 20 ఏళ్లు ఒకే పార్టీలో కొనసాగాను. ఆ తర్వాత ఈ పార్టీ (వైసీపీ)లోకి రావడం జరిగింది. మొదట నాకు అన్నం పెట్టింది తెలుగు చిత్ర పరిశ్రమ, తెలుగు ప్రేక్షక దేవుళ్లు, నా నిర్మాతలు, నా దర్శకులు, నా హీరోలు. ఈ రోజున ఈ రేంజికి ఎదిగాను, 45 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నాను, దాదాపు 6 భాషల్లో 1200 పైచిలుకు సినిమాలు చేశాను. నాకు దయాగుణం ఉంది కాబట్టి రాజకీయ బలం కూడా తోడైతే పది మందికీ సాయపడగలను అనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చాను. అంతే తప్ప, రాజకీయాలు చేయాలని మాత్రం రాజకీయాల్లోకి రాలేదు. ఇండస్ట్రీ నాకు ఇంత మంచి లైఫ్ ఇచ్చింది నేను ఏం చేస్తే బాగుంటుంది అని నలుగురినీ చూసి నేను మా నాన్న గారి పేరు మీద ట్రస్టు స్థాపించాను. గత 16 ఏళ్లుగా ట్రస్టు ద్వారా సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నాను. కరోనా సంక్షోభ సమయంలోనూ ఆపన్నులను ఆదుకున్నాను. చుట్టాల్లోనూ, బయటి వాళ్లలోనూ చాలామందిని నేను చదివించాను. నా ఆదాయంలో 20 శాతం ట్రస్టుకు కేటాయిస్తుంటాను. విదేశాల్లో ఏదైనా ఈవెంట్లు చేస్తే, వచ్చే ఆదాయంలో 60 శాతం ట్రస్టుకే అందిస్తుంటాను. నేను ఏ పార్టీలో ఉన్నా వ్యక్తిగతంగా ఎవరినీ విమర్శించలేదు. నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గురించే మాట్లాడతాను మా పార్టీ ఎమ్మెల్యేలను, మా పార్టీ నాయకుడ్ని పొగుడుతానే తప్ప, ఇతర పార్టీల్లోని నేతలను ఒక మాట అనడం కానీ, వారి వ్యక్తిగత జీవితాలను విమర్శించడం కానీ చేయలేదు. నేను ఎవరినైనా ఒక్క మాట అన్నట్టు మీకు ఎక్కడా కనిపించదు. ఇవాళ నేను మీ ముందుకు రావడానికి కారణం ఏమిటంటే నేను ఏ పార్టీ మనిషిని కాదు, ఏ పార్టీ మద్దతుదారుడ్ని కాదు, నేను కేవలం ఒక సాధారణ పౌరుడ్ని. ఇక నుంచి నేను ఒక కామన్ మేన్ లాగే ఉండి నా సినిమాలేవో నేను చేసుకోవాలని



నిర్ణయించుకున్నాను. ఈ మాట చెప్పడానికే మీ ముందుకు వచ్చాను. ప్రతి ఐదేళ్లకోసారి అందరూ ఎలా వెళ్లి ఓటేసి వస్తారో, నేను కూడా ఓ సాధారణ పౌరుడిలా వెళ్లి ఓటేసి వస్తాను. ఇంతటితో రాజకీయాలకు స్వస్తి. గుడ్ బై" అంటూ అలీ ప్రకటన చేశారు. మరోవైపు 2019 ఎన్నికలకు ముందు అలీ వైసీపీలో చేరారు. వైసీపీ తరుపున కూడా ప్రచారం చేశారు. ఆ తర్వాత 2022లో వైసీపీ ప్రభుత్వం ఆయనను ఏపీ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుడిగా నియమించింది. ఆ తర్వాత 2024 ఎన్నికల్లో అలీకి వైసీపీ అధిష్టానం సీటు ఇస్తుందని ప్రచారం జరిగింది. గుంటూరు జిల్లాలో ఆయనకు సీటు ఇవ్వవచ్చనే వార్తలు వచ్చాయి. అయితే అలీకి వైసీపీ అధిష్టానం ఆ ఛాన్స్ ఇవ్వలేదు. అయితే 2024 ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైంది. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో అలీ రాజకీయాలకు గుడ్ బై చెప్పడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# సౌత్ గ్లాసు ప్రైవేటు కంపెనీలో ప్రమాదం

- కంపేసర్ గ్యాస్ బ్లాస్ట్ ఫర్నేస్ పేలి
- 15 మందికి గాయాలు..?
ముగ్గురు మృతి..?
చెందినట్లు సమాచారం



షాద్నగర్ (ప్రశ్న న్యూస్) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని బూర్గుల గ్రామ శివారులో ఉన్న సౌత్ గ్లాస్ పరిశ్రమలో కంపెసరు గ్యాస్ బ్లాస్ట్ జరిగి 15 మందికి తీవ్ర గాయాలు కాగా సుమారు ముగ్గురు మృతి చెందినట్లు సమాచారం గాయపడిన కార్మికులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

# గంజాయితో పట్టుబడిన నలుగురు వ్యక్తులు అరెస్ట్

గంజాయి సేవించిన, విక్రయించిన
కఠిన చర్యలు తప్పవు: ఎస్పీ అఖిల్ మహాజన్



సిరిసిల్ల(ప్రశ్న న్యూస్) జిల్లాలో గంజాయిని అమ్ముతున్న ముఠాను అరెస్టు చేసి 4 కిలోల700 గ్రాముల గంజాయి,30 గ్రాముల గంజాయి చాకిలెట్స్, నాలుగు మొబైల్ ఫోన్స్, రెండు బ్యాగ్స్, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ కలవేన ప్రవీణ్ అనే వ్యక్తి చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో నర్సింగ్ కోర్సు చేస్తూ బొమ్మకల్ నందు సాయిచరణ్, సాయిబబ్బిలతో కలిసి రూమ్ అద్దెకు తీసుకొని సాయి చరణ్, ప్రవీణ్ గంజాయిని అక్షయ్ కి తెలిసిన వ్యక్తి వద్ద బద్రాచలంలో కొనుక్కొని వచ్చి అట్టి గంజాయిని రూమ్ లో పెట్టుకొని ముగ్గురు కలిసి గంజాయిని వేములవాడ, సిరిసిల్లలో ఫోన్స్ ద్వారా ఇతరులకు తెలుపుతూ, వారికి అమ్ముతూ లాబాలు పొందుతున్నారు. గత 4 రోజుల క్రితం ప్రవీణ్, సాయి చరణ్ లు కలసి తెలిసిన వ్యక్తి వద్ద గంజాయి,గంజాయితో తయారు చేసిన చాక్లెట్ ను కొనుక్కొని వచ్చి అప్పటి నుండి గంజాయి తాగుతూ, తాగగా మిగిలిన గంజాయిని, గంజాయితో తాయారు చేసిన చాక్లెట్ ను తీసుకొని సిరిసిల్లలో అమ్మడానికి ప్రవీణ్, సాయి చరణ్, సాయి రామ్ లు బైక్ పై కొత్తచెరువు వద్ద గల స్మశానవాటిక వద్దకు వచ్చిన తర్వాత సాయి చరణ్ తనకు తెలిసిన వ్యక్తులకు ఫోన్ చేయగా కొద్ది సమయము తర్వాత వెంకటేష్, అక్షయ్, జోసెఫ్ లు అక్కడికి చేరుకోని గంజాయి, గంజాయితో తాయారు చేసిన చాక్లెట్ కావాలని అడుగగా వారికి గంజాయి, గంజాయి చాక్లెట్ లను అమ్మగా వారిని పట్టుకునే క్రమములో సాయి చరణ్, సాయి రామ్ లు డబ్బులు, కొంత గంజాయితో పారిపోగ ప్రవీణ్, వెంకటేష్, అక్షయ్, జోసెఫ్ లను పట్టుకొని వారి వద్ద నుండి మొత్తం 4 %ెస్త్ర% ల 700 గ్రాముల గంజాయి,30 గ్రాముల గంజాయి చాక్లెట్, 4 సెల్ ఫోన్ లు, 2 బైక్ లు, 2 బ్యాగ్ లు స్వాధీనమ్ చేసుకొని నలుగురిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపనైనది. పరారీలో ఉన్నవారిని కూడా త్వరలో పట్టుకోవడం జరుగుతున్నారు. జిల్లాలో గంజాయి సేవించిన, విక్రయించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుదాని, యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనము చేసుకోవద్దని,గంజాయితో తయారు చేసిన పదార్థముల గూర్చి సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించగలరని ఎస్పీ తెలిపారు. డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ రఘుపతి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీకాంత్ సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.

# తీహార్ జైల్లో కవితతో హరీష్ రావు ములాఖత్

## - లిక్కర్ కేసు తాజా పరిణామాలపై చర్చ

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టు అయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో మాజీ మంత్రి హరీశ్ రావు శుక్రవారం ములాఖత్ అయ్యారు. ఈ ములాఖాత్ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నట్లుగా తెలుస్తోంది. బెయిల్ పిటిషన్లపై విచారణతో పాటు కుటుంబానికి చెందిన పలు అంశాలపై చర్చించినట్లుగా తెలుస్తోంది. ఇటీవలే మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, సబితా ఇంద్రారెడ్డి, కేటీఆర్ కవితను కలిశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని ఇటీవల కోర్టు మరోసారి పొడిగించింది. జులై 5వ తేదీ వరకు ఆమె కస్టడీని పొడిగిస్తూ ఢిల్లీ రౌస్ ఎవెన్యూ కోర్టు ఉత్తర్వులు జారీచేసింది.

### - మార్చి 15న కవితను అరెస్టు చేసిన ఈడీ

లిక్కర్ స్కాం కేసులో మార్చి 15వ తేదీన ఈడీ హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ మీద ఆమె తీహార్ జైల్లో ఉన్నారు. ఇక.. ఈ కేసులో ఈడీ, సీబీఐ వేర్వేరుగా ఆమెను అరెస్ట్ చేయగా.. బెయిల్ కోసం ఆమె కూడా విడివిడిగా ఢిల్లీ హైకోర్టులో పిటిషన్లు వేశారు. ప్రస్తుతం వాటిపై విచారణ జరుగుతోంది. మొదట ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు లోనే బెయిల్ పిటిషన్లు వేశారు. ఇది రాజకీయ కక్షతోనే జరిగిన అరెస్టుగా ఆమె వాదించారు. అయితే.. ఆమె బయటకు వస్తే కేసును ప్రభావితం చేస్తారని దర్యాప్తు సంస్థల వాదనలో కోర్టు ఏకీభవించింది. ఆమె బెయిల్ పిటిషన్లను తోసిపుచ్చింది. తర్వాత ఉన్నత న్యాయస్థానాల్లో బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నారు.

### - లిక్కర్ స్కాంలో కవితపై ఇవే అభియోగాలు

లిక్కర్ కేసులో కవితపై ఈడీ పలు అభియోగాలు మోపింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మొత్తంగా రూ.1100 కోట్ల నేరం జరిగిందని ఈడీ పేర్కొంది. అందులో 192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందని తెలిపింది. ఆమ్ ఆద్మీ పార్టీకి 100 కోట్ల ముడుపులు ఇచ్చినట్లు చెప్పింది. అంతేకాకుండా 292 కోట్ల నేరంలో కవిత పాత్ర ఉందని ఈడీ ఆరోపించింది. మరోవైపు కవిత డిజిటల్ ఆధారాలను ధ్వంసం చేసిందని కూడా ఈడీ పేర్కొంది. ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఏం చేశారో ఈడి, సిబిఐ తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు.ఎమ్మెల్సీ కవిత సాక్షులను బెదిరించడం తో పాటు, సాక్ష్యాలను జరిపి వేసే ప్రయత్నం చేశారని అందువల్ల ఆమెకు బెయిల్ ఇవ్వకూడదని ఈడీ, సిబిఐ తరపు న్యాయవాదులు ఢిల్లీ హైకోర్టుకు వివరించారు. కవితకు ఈ డి సమన్లు జారీ చేసిన రెండు రోజుల్లోనే ఆమె నాలుగు ఫోన్లను ఫార్మాట్ చేశారని పేర్కొన్నారు.

### - కవితకు బెయిల్ ఇవ్వొద్దని వాదిస్తున్న ఈడీ

కవిత సాధారణ మహిళ కాదని పేర్కొన్న ఈడి రాజకీయ శక్తిసామర్థ్యాలు ఉన్న వ్యక్తని, ఒక రాష్ట్రానికి సీఎంగా పనిచేసిన వ్యక్తి కూతురని పేర్కొన్నారు. విదేశాలలో ఫైనాన్స్ లో మాస్టర్స్



చేసి వచ్చి, రాజకీయాలలో ఉన్నత స్థానాలను చేపట్టిన వ్యక్తి అని గుర్తు చేశారు. ఈ కేసులో బుచ్చిబాబు, అరుణ్ పిళ్లై లను బెదిరించి తనకు వ్యతిరేకంగా ఇచ్చిన వాంగ్మూలాలను ఉపసంహరించుకునేలా కవిత ఒత్తిడి చేశారని ఈడి కోర్టు దృష్టికి తీసుకువెళ్ళింది.

# గాజులరామారంలో రోమన్ ఐస్లాండ్ క్లాత్‌షోరూం ప్రారంభం

- ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ రావుల శేషగిరి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) గాజులరామారం డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర గార్డెన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన రొమన్ ఐస్లాండ్ మెన్స్ క్లాత్ షోరూమ్‌ను ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గాజులరామారం బీజేపీ కార్పొరేటర్ రావుల శేషగిరిరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా క్లాత్‌షోరూం నిర్వాహకులు చౌదర్‌పల్లి వెంకట్, కటకం భరన్‌కుమార్‌లను, వారి కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వినియోగదారుల మన్ననలు పొంది భవిష్యత్‌లో వ్యాపారంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కార్పొరేటర్ రావుల శేషగిరిరావు ఆకాంక్షించారు.

అనంతరం కార్పొరేటర్‌ను క్లాత్‌షోరూం నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాయి నేత, ఆంజనేయులు, రవికాంత్, మురళీకృష్ణ, జగదీష్, రంగారావు, ప్రభాకర్ గుప్తా, శ్రీనివాస్, రావుల శేషగిరి యువసేన సభ్యులు భరత్, రవి, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒకే స్టేజ్ మీదికి చంద్రబాబు, రేవంత్

## - తొలి ప్రపంచ కమ్మ మహాసభలో ములాఖత్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రపంచ కమ్మ మహాసభకు హైదరాబాద్ కు వేదిక కానుంది. కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జులై 20-21 తేదీలో తొలి ప్రపంచ కమ్మ మహాసభ హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ లో నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు జెట్టి కుసుమకుమార్ వెల్లడించారు.

ఈ సభల ద్వారా కమ్మ సామాజిక వర్గాన్ని ఒకే వేదిక మీదకు తీసుకురావటం..విశేష సేవలందించిన వారికి గుర్తింపు ఇవ్వటంతో పాటుగా ఇతర వర్గీయులకు చేయూతనిచ్చేలా కార్యక్రమాలు ఖరారు చేసారు.

### - కమ్మ మహాసభ ద్వారా

కమ్మ సామాజిక వర్గీయుల ఐక్యత, అభివృద్ధి, భవిష్యత్ లక్ష్యాల సాధన కోసం కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ ఏర్పాటు చేసారు. ఈ సంస్థ జెట్టి కుసుమకుమార్ నాయకత్వంలో ఏర్పాటు అయింది. ఈ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ వేదికగా ప్రపంచ కమ్మ మహాసభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు.

ఇందు కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులు తరలి వస్తున్నారు. ప్రధానంగా ఈ మహాసభలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డిలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని కుసుమ కుమార్ వెల్లడించారు.

### - ఇద్దరు సీఎంల హాజరు

భారతదేశజనాభాలో 1.5శాతంగా, ప్రపంచవ్యాప్తంగా 2.1కోట్ల మంది కమ్మ సామాజిక వర్గీయులు ఉన్నారని వివరించారు. వీరిని ఒకే వేదికపైకి తీసుకురావడం, గ్రామీణ ప్రాంతాల్లోని వారికి నైపుణ్యాభివృద్ధి, రైతులకు ఆసరా, సభల నిర్వహణ, ఇతర సామజిక వర్గీయులకు చేయూతనందించడం, విశేష సేవలందించిన వారిని గుర్తించి వారిని సత్కరించడం వంటి



లక్ష్యాలతో తమ సంస్థ కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ పనిచేస్తుందని కుసుమకుమార్ చెప్పారు.
ఈ సభల్లో సంస్థ భవిష్యత్ లక్ష్యాలను ఖరారు చేయటంతో పాటుగా అతిథుల స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఉంటాయని చెప్పారు.

### - భవిష్యత్ లక్ష్యాలతో

ఈ తొలి మహాసభలో మేథోసంపద పరస్పర మార్పిడి, కమ్మ కుటుంబాల సమాచార బదిలీ, వెనుకబడిన కుటుంబాలకు ఆలంబన అందించనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాల నిర్వహణ, విశిష్ట వ్యక్తుల గుర్తింపు ఇచ్చేలా కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పుకొచ్చారు. భవిష్యత్ ను తీర్చి దిద్దేలా యువతకు చేయూత, రాజకీయ సాధికారత, వ్యవసాయానికి తోడ్పాటు, పెట్టుబడులు, ఉద్యోగవకాశాల్లో పెద్దపీట వేయడం వంటివాటిపై చర్చిస్తారని జెట్టి కుసుమ కుమార్ పేర్కొన్నారు.

# వృద్ధుల ఆశ్రమం సందర్శనలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## బద్దెనపల్లి అంగన్వాడి సెంటర్, వృద్ధాశ్రమం పరిశీలన

**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** మీ ఆరోగ్యం ఎలా ఉంది. సౌకర్యాలు ఎలా ఉన్నాయి. భోజన వసతి ఎలా ఉంది అంటూ వృద్ధులను ఆరా తీశారు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి లోని వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలోని వంటగది, స్టోర్ రూం, డైనింగ్ హాల్, ఆటలను ఆడుకునే గదిని పరిశీలించారు. అనంతరం వృద్ధులను ఆత్మీయ%శీ%గా పలుకరించారు. వారి గదిలో కూర్చొని యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని వృద్ధులను అడిగారు. వృద్ధులు నడిచేందుకు ఉపాధి హామీలో (వాకింగ్ ట్రాక్ )మార్గం వేయాలని అధికారులకు సూచించారు. రోజూ ఏ ఏ కూరలు పెడుతున్నారు, ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారా అని వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూం లో అన్ని సరుకులు, ఫ్రిడ్జ్ లో ఆహార పదార్థాలు పరిశీలించారు.

### పిల్లల బరువు పరిశీలన



బద్దెనపల్లి లోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు హాజరు అయ్యారో రిజిస్టర్లో తనిఖీ చేశారు. విద్యార్థుల బరువును పరిశీలించారు. వంట గదిని పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు



చేశారు. ఈ అంగన్వాడి లో 24 మంది హాజరు అయ్యారని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ స్థానిక మండల పరిషత్ పాఠశాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సీడీపీఓ అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం లో మూతపడిన భవనాలతో పొంచి ఉన్న ప్రమాదం



పోలవరం( ప్రశ్న న్యూస్)ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్మించిన గిరిజన సంక్షేమశాఖ వసతి గృహం మూసివేసి దాదాపు ఏడుసంవత్సరాలు కావస్తోంది అందులో చదువుతున్న బాలికలను బోడిగూడెం ఆశ్రమ పాఠశాల భవనం గురించి పట్టించుకునే నాధుడేలేడు దీంతో విపరీతంగా పెరిగిన తుప్పలతోపాటు, పాములు, విషపుగులు విపరీతంగా పెరుగుతున్నాయి. దానితో విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాళ్ళ తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి తక్షణమే భవన పరిసరాలను శుభ్రం చేయించాలని ఆ ప్రాంతం వాసులు కోరుతున్నారు.

## అబ్దుల్‌మియా కుంట కబ్జాల కూల్చివేతల్లో

# అధికారుల పక్షపాతం: బిజెపి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, శంభీపూర్ గ్రామంలోని అబ్దుల్‌మియా కుంట నందు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో ఆక్రమణలు, 4 అక్రమ నిర్మాణాలు జరిగాయని, కానీ గత వారం ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు బిజెపి పార్టీకి చెందిన టీ స్టాల్ షెడ్లను మాత్రమే తొలగించడం అన్యాయమని, చెరువు ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్‌లో టిఆర్ఎస్ నాయకులు, ఇతరులవి తొలగించాలని దుండిగల్ ఎమ్మార్వోకి, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు శుక్రవారం బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఆకుల సతీష్, కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ శంభీపూర్ గ్రామంలో అబ్దుల్‌మియా కుంట (ఐ.డీ: 2800/ఈ/ఎన్/17) పూర్తి విస్తరణ 2.53 ఎకరాలుగా ఉందని, చెరువు సర్వే చేసి ప్రాథమిక నోటిఫికేషన్ 2019లో గుర్తించడం జరిగింది. కానీ ఇటీవల కాలంలో చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో ఆక్రమించుకొని సిమెంట్ ఫ్రీ కాస్ట్ వాల్‌తో రెండు చోట్ల ఆక్రమించుకొని నిర్మాణాలు చేయడం, అదే విధంగా మరొకచోట కిర్బీ షీట్‌తో భారీ షెడ్డు నిర్మాణం జరిగిందని ఆరోపించారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ ఆక్రమణలు జరుగుతుంటే మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఇటీవల ఒక్క అక్రమ నిర్మాణాన్ని మాత్రమే కూల్చివేసి మిగతా వాటిని వదిలివేయడంలో ఆంతర్యమేమిటి ప్రశ్నించారు. మిగిలిన చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌లో ఆక్రమించుకుని చేసిన అక్రమ నిర్మాణాలు ఓ టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకుడువి కాబట్టే ఆక్రమణ, నిర్మాణాలని కూల్చివేయకుండా అధికారులు కుంటి సాకులు చెబుతూ వారికి సహకరిస్తున్నారని





అర్థమవుతుందన్నారు. అంతేకాకుండా అబ్దుల్‌మియా కుంట ఎఫ్‌టిఎల్ /బఫర్ జోన్ (ఎ9, ఎ10, ఎ11, ఎ12, ఎ13, ఎ14, ఎ15) వచ్చే అక్రమ కాంపౌండ్ వాల్స్ నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలని, చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా చెరువు ఆక్రమణకు గురి కాకుండా చుట్టూ ఫెన్సింగ్ వేసి రక్షించాలని సతీష్, కృష్ణారెడ్డిలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సోను ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ప్రజలకు

# అండగా కొలన్ హన్మంత్‌రెడ్డి

**సీఎం సహాయనిధి నుండి సుదీప్‌కు**

**రూ. 2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పేదలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి నిరూపించుకుంటున్నారు. బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని ఉషోదయ టవర్స్ లో నివాసితులైన సత్యనారాయణ కుమారుడు సుదీప్ గత కొన్నిరోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుటకు సరైన ఆర్థిక స్తోమత లేకపోవడంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించారు. కేహెచ్‌ఆర్ వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- సీఎం సహాయనిధి - ఎల్వోసీని మంజూరి చేయించారు. ఈ మేరకు రూ. 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు ) సీఎంఆర్ఎఫ్ - ఎల్.ఓ.సీ మంజూరు పత్రాలను సత్యనారాయణ కుటుంబ సభ్యులకు కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా తాను ముందుంటానని హన్మంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. అనంతరం కేహెచ్‌ఆర్‌కు సత్యనారాయణతో పాటు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, మాజీ కౌన్సిలర్ రషీద్, సిద్దయ్య, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, గాదె వినోద్, ఎండీ రజాక్, అమెర్, దినేష్, సంపంగి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజిరెడ్డి ఎన్నికపై అధిష్టానం ఆలోచన చేయాలి.

**- టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ పార్టీకి ద్రోహం చేసిండు**

**- రాజిరెడ్డి అవినీతి అక్రమాలతో బీఆర్ఎస్ పార్టీకి చెడ్డపేరు**

**- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు లేఖ పంపిస్తా**

**- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ వెల్లడి**

మంథని (ప్రశ్న న్యూస్) టీబీజీకేఎస్ అధ్యక్షుడిగా చెప్పుకుంటున్న రాజిరెడ్డి ఎన్నికపై అధిష్టానం ఆలోచన చేయాలని బీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కోరారు. శుక్రవారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజిరెడ్డి అధ్యక్ష ఎన్నికపై తమకు ఎలాంటి సమాచారం లేదని, అధిష్టానం నియమించిందా లేక తమకు తామే ప్రకటించుకున్నారో తెలియదన్నారు. టీబీజీకేఎస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న రాజిరెడ్డి ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీలకు అమ్ముడు పోయి కింది స్థాయి నాయకులకు పార్టీలోకి చేర్పించారని ఆయన ఆరోపించారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ ఓటమికి ప్రధాన కారణం రాజిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అంతర్గతంగా మద్దతుతెలుపుతూ ఇటు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ పార్టీని మోసం చేస్తున్నాడని, ఈ విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్



ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తామని, ఈ మేరకు రాజిరెడ్డి వ్యవహారంపై లేఖను పంపిస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హాయాంలో సీఎం కేసీఆర్ సింగరేణి కార్మికుల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని, వారసత్వ ఉద్యోగాలు ఇప్పించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. సింగరేణి సంస్థలో పనిచేసే అధికారులు ఏ విధంగా ఏసీల్లో ఉంటారో అదే రీతిలో కార్మికులకు సైతం ఏసీల సౌకర్యం కల్పించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. గత ఎన్నికల్లో సైతం రాజిరెడ్డి అవినీతి అక్రమాలతో బీఆర్ఎస్‌పార్టీ ఓటమి పటం చెందిందని,కార్మికులు పార్టీని దూరం చేసుకున్నారని ఆయన వివరించారు. అంతేకాకుండా గతంలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఎంతో మందినుంచి వసూళ్లు చేశారని ఆయన వివరించారు. ఇలాంటి వ్యక్తి టీబీజీకేఎస్‌అధ్యక్షుడిగాఉంటే తాము ముందుకు నడువలేమని,ఆయన వెంట కార్మికులు రారని ఆయన స్పష్టం చేశారు. రాజిరెడ్డి అధ్యక్ష ఎన్నిక విషయంలో అధిష్టానం పునరాలోచన చేయాలని, అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తిని కార్మిక సంఘ నాయకుడిగా నియమిస్తే పార్టీకి నష్టమేనని ఆయన అన్నారు.

# గద్దలపల్లి గ్రామంలో ఎస్బిఐ మేనేజర్ రైతులకు క్రాప్ లోన్ రెన్యువల్ గురించి సదస్సు



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని రెవెన్యూ డివిజన్లో 28-06-2024 మంథని మండలంలోని గద్దలపల్లి గ్రామంలో క్రాప్ లోను రెన్యువల్ గురించి ఎస్బిఐ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామ ప్రజల సమక్షంలో క్రాప్ లోను రెన్యువల్ చేసుకోవాలి మళ్లీ తీసుకోవాలి బ్యాంకు ఒకసారి ఇస్తే దాన్ని రెన్యువల్ చేసుకుంటూ మళ్ళీ కట్టుకోవాలని ఎస్బిఐ మేనేజర్ పురుషోత్తం ప్రజలకు వివరంగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఎస్బిఐ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

# భారత ఆర్థిక అక్షయ పాత్ర శీలురు. స్వర్గీయ పీ వీ జీ

**- 1990 దశకం లో భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టినారు**

**- బహు భాష కోవిదులు మాజీ ప్రధానమంత్రి**

మంథని ( ప్రశ్న న్యూస్) మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలోని మొదలైన పివి వ్యవస్థ అతాలకుతలం నుండి వెలికి తీసి వెలుగులతో అక్షయ పాత్ర గా తీర్చిన అగ్రజ్యుడీ ఆనాటి ప్రదాని ఈనాటి స్వర్గీయ పి.వి జీ అని కొనియాడారు.,పివీ జయంతి పురస్కరించుకుని మంథని విద్యార్థి యువత కార్యాలయంలో కొండేల మారుతి అధ్యక్షత న జయంతి వేడుకలు జరిగాయి. 1957 సం లో మంథని నుండి ఎం ఎల్ ఏ గా మొదలైన పి వి రాజకీయ ప్రస్థానం దేశ ప్రధాన మంత్రి వరకు కొనసాగిన తీరు తెన్నులను పలువురు విశ్లేసించారు. ప్రపంచ మేధోనిధి గా విఖ్యాతులైన పీ వీ జీ ని భారత రత్న వరించడం మహద్భాగ్యామంగా జాతి గర్వించిందన్నారు. ముగింపు అంకం లో పీ వీ కి ఆటంకాలు ఎదురైనా ఆదీ కొందరీ కుటిలత్వమేననీ ప్రపంచం గుర్తించి దన్నారు. భాజపా నాయకులు సత్యప్రకాశ్ , సామాజిక స్రష్ఠ రామాడుగు మారుతీ ,రావు ,ఫీలిం సెన్సార్ బోర్డు సభ్యులు భోగోజు శ్రీనివాస్ ,సీనియర్ సిటిజన్స్ ఫోరం కన్వీనర్ తాటి బుచ్చన్న గౌడ్ ,మంథని ఘంటసాల బిరుదాంకితూలు సర్వ చిన్న బాపు. పాల్గొని ప్రసంగిచారు.జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమైన పీ వీ జీ జయంతి వేడుక ఆయన స్మత్యార్థ గానమృతం తో ముగిసింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.




# కేసీఆర్ అరెస్టు కోసం చూస్తున్నారా...

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు క్రమంగా తమిళనాడు రాజకీయాలను తలపిస్తున్నాయి. అధికారంలోకి వచ్చాక.. అధికారం కోల్పోయిన వారిని వేధించడం, కేసులు పెట్టడం, అరెస్టు చేయడం తమిళనాడులో దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదే సంస్కృతి వస్తున్నట్లు కనిపిస్తోంది. 2014లో టీడీపీ అధికారంలోకి రాగా, జగన్ అరెస్ట్ అయ్యారు. దీంతో 2019 ఎన్నికల్లో జగన్ సారథ్యంలో వైసీపీ ఘన విజయం సాధించింది. దీంతో జగన్ సీఎం అయ్యారు. 2023లో జగన్ ప్రతిపక్ష నేత చంద్రబాబును అరెస్టు చేయించారు. దీంతో 2024 ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించి చంద్రబాబు సీఎం అయ్యారు. ఇక తెలంగాణలో 2014లో సీఎం అయిన కె.చంద్రశేఖర్‌రావు ఓటుకు నోటు కేసులో రేవంత్‌రెడ్డిని అరెస్టు చేయించారు. దీంతో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారు.తెలంగాణ, ఏపీ సీఎంలు ఇద్దరూ ఇప్పుడు గత ప్రభుత్వాల నిర్ణయాలపై విచారణ జరుపుతున్నారు. రేవంత్‌రెడ్డి ప్రాజెక్టుల్లో అక్రమాలు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో జరిగిన అవకతవకలపై కమిషన్లు నియమించారు. ఈ కమిషన్లు ఇప్పుడు విచారణ చేపడుతున్నాయి. అయితే కమిషన్ల నివేదిక ఆధారంగా కేసీఆర్ అరెస్ట్ అవుతారని ప్రచారం జరుగుతోందికానీ, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో రేవంత్ మాజీ సీఎం కేసీఆర్‌ను అరెస్టు చేయకపోవచ్చన అభిప్రాయమే వ్యక్తమవుతోంది. ఎందుకంటే.. అరెస్ట్ అయిన నేతలు వరుసగా ముఖ్యమంత్రి అవుతున్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ అరెస్ట్ విషయంలో రేవంత్‌రెడ్డి పునరాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే ఇప్పుడు కేసీఆర్‌కు ధైర్యం ఇస్తోంది. అయితే కమిషన్ విచారణ అనంతరం అరెస్ట్ అయ్యేది అధికారులే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.తెలంగాణలో ఇప్పటికే అధికారులు అరెస్టులు కొనసాగుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు పోలీస్ అధికారులు అరెస్టు అయ్యారు. ఇక గొర్రెల పంపిణీ పథకంలోనూ కోట్ల రూపాయల అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. ఈ కేసులోనూ అధికారులు అరెస్ట్ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో అక్రమాల విచారణలోనూ అధికారులే అరెస్ట్ అవుతారని తెలుస్తోంది. ఇందులో సీఎం కేసీఆర్‌ను అరెస్టు చేయకపోవచ్చున్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# కర్మ... రిటర్న్స్..

## - బయిటకు రాని వైసీపీ నేతలు

**నెల్లూరు :** వైసీపీ లో ఒక్కనేత బయటకు రావడం లేదు. ఐదేళ్లు పదవులు అనుభవించిన వారు ఇప్పుడు కనిపించడం లేదు. ఫలితాలు వచ్చి కొద్ది రోజులే కావడంతో ఇంకా బయటకు రాకపోవచ్చన్న ఒక వాదన వినిపిస్తున్నప్పటికీ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని కూలగొట్టినా ఒకరిద్దరు నేతలు తప్ప ఎవరూ స్పందించకపోవడంతో ఇప్పుడు ఆ పార్టీ పరిస్థితి అద్దం పడుతుంది. అధికారంలోకి రాకపోతే ఎవరికైనా ఇంతే పరిస్థితి అని అర్థమవతుంది. నాడు తెలుగుదేశం పార్టీ పరిస్థి?తి కూడా ఇంతే ఉంది. ఇప్పుడు వైసీపీకి అదే పరిస్థితి తలెత్తింది. అధికారంలో లేకపోవడంతో నేతలు కూడా మనకెందుకొచ్చిన పీకులాట అని ఎవరూ పెద్దగా గొంతు విప్పడానికి కూడా సాహసించే ప్రయత్నం చేయడం లేదు. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీకి చెందిన ఒక్కనేత కూడాబయటకు రాలేదు. అప్పుడు కూడా ఒకరిద్దరు నేతలు మినహా ఎవరూ బయటకు రాలేదు. దాదాపు మూడున్నరేళ్లు అసలు బయటకు రావడానికే నేతలు భయపడ్డారు. బయటకు వచ్చిన నేతలపై నాటి వైసీపీ ప్రభుత్వం కేసులు పెడుతుండటంతో మిగిలిన వారు దూరమయ్యారు. అంతెందుకు 2019 ఎన్నికలలో గెలిచిన 23 మంది ఎమ్మెల్యేలలో నలుగురు వైసీపీ మద్దతుదారులుగా మారిపోయిన మిగిలిన పద్దెనిమిది మందిలో ఒకరిద్దరు మినహా ఎవరూ బయటకు రాలేదు. కానీ అప్పుడు చంద్రబాబు నాయుడు మాత్రం ఊరుకోలేదు. బయటకు వచ్చి తాను ఉన్నానంటూ కార్యకర్తలకు భరోసా ఇచ్చినా ఎవరూ అంత సాహసం చేయలేకపోయారు. పార్టీని గాడిలో పెట్టడానికి చంద్రబాబుకు దాదాపు మూడేళ్లుకు పైగానే పట్టింది. ఒంగోలులో జరిగిన మహానాడు తర్వాతనే నేతలు బయటకు వచ్చి తమ నియోజకవర్గంలో కార్యకర్తలకు అండగా నిలిచారు. చంద్రబాబు ఇచ్చిన ధైర్యం, వరసగా అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సమావేశాలతో పార్టీ ఒక దారిన పడింది. కార్యకర్తలు వస్తున్నా నేతలు మాత్రం ఓటమి నుంచి బయటకు రావడానికి దాదాపు మూడున్నరేళ్లు పట్టిందంటే అతిశయోక్తి కాదు. చాలా మంది ఇతర ప్రాంతాలైన హైదరాబాద్, బెంగళూరు, మద్రాస్ వెళ్లి తమ వ్యాపారాలు చూసుకున్నారు తప్పించి పార్టీ క్యాడర్ కు నేతలు అండగా నిలిచిన వారు అతి కొద్ది మాత్రమేనని చెప్పాలి. చంద్రబాబు నేతలను ఒక దారికి తేవడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. చివరకు గట్టిగా వార్నింగ్ లు ఇస్తే తప్ప బయటకు రాలేదు. ఇప్పుడు వైసీపీ కూడా అదే పరిస్థితి. జగన్ తప్ప ఎవరూ బయటకు రాలేదు. పేర్నినాని, గుడివాడ అమర్‌నాథ్ వంటి నేతలు మాత్రం బయటకు వస్తున్నారు. నేతలు పూర్తిగా నైరాశ్యంలో ఉన్నట్లే కనిపిస్తుంది. ప్రభుత్వం ఇంకా పూర్తిస్థాయిలో తనకార్యక్రమాలు ప్రారంభించలేదు కానీ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి ఆందోళనలు చేపట్టేందుకు ఇది సమయం కాదన్నది కొందరి నేతల వాదన అయినప్పటికీ కనీసం పార్టీ కేంద్ర కార్యాలయాన్ని కూల్చడంతోనైనా బయటకు రాకుండా ఉండటం ఎంతవరకూ సబబని క్యాడర్ ప్రశ్నిస్తుంది.

గత ఎన్నికల్లో టిక్కెట్లు పొంది గెలుపొందితే అధికారాన్ని ఎంజాయ్ చేసేవారని, అదే గెలవకపోయినంత మాత్రాన క్యాడర్ ను మర్చిపోతే ఎలా అంటూ అనేక మంది సోషల్ మీడియాలో నిలదీస్తున్నారు. జగన్ ఆరు నెలల తర్వాత అంటే డిసెంబరు నుంచి బయటకు వస్తారని అంటున్నారు. అప్పుడేమైనా నేతలు బయటకు వచ్చే అవకాశం ఉందా? లేదా? అన్నది తేలనుంది.

# నెక్ట్స్ టార్గెట్ గంగుల కమలాకర్

**కరీంనగర్ :** ఆపరేషన్ ఆకర్ష్ తో బీఆర్ఎస్ విలవిలలాడుతున్నది. హస్తం పార్టీ గూటికి చేరుతున్న ఎమ్మెల్యేలతో బలహీన పడుతున్నది. దీంతో మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పై ఫోకస్ పెట్టింది. బీసీ ఎమ్మెల్యేకు గాలం వేసిందా.. ఉచ్చులోకి లాగేందుకు రాయబారాలు పంపిందా ఇంతకీ ఎవరా ఎమ్మెల్యే పార్టీ మార్పు ప్రచారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇచ్చిన వివరణ ఏంది ఏంటి ఆ కథ.మాజీ మంత్రి గంగుల కమలాకర్ తెలంగాణ పాలిటిక్స్ లో పరిచయం అక్కర్లేని నేత. అందరికీ సుపరిచితుడు. ఫైర్ బ్రాండ్ గా పేరుగాంచారు. పిల్లలనుంచి పెద్దల వరకు ఆత్మీయంగా పలకరించే వ్యక్తి. ఆపదలో ఉంటే నేనున్నాననే మంచి మనసున్న నేత. కరీంనగర్ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. వెలమల కోటాలో పాగా వేసిన బీసీ నేతగా చరిత్ర సృష్టించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఈయన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు డైరెక్ట్ గా విపక్షాలపై విరుచుకుపడేవారు. రివర్స్ అటాక్ చేస్తే అదే స్థాయిలో తిప్పి కొట్టేవారు. నాలుగో సారి ఎమ్మెల్యే గెలిచిన తర్వాత సైలెంట్ అయ్యారు. అప్పట్లో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి పై ఘాటు వ్యాఖ్యలు చేసి అందరూ దృష్టిని ఆకర్షించారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోగానే ఈ ఎమ్మెల్యే స్వరం మూగపోయింది. కాంగ్రెస్ గాలిని తట్టుకొని బీఆర్ఎస్ వ్యతిరేకతను అధిగమించి ఎమ్మెల్యేగా బండి సంజయ్ పై తక్కువ మెజార్టీతో విజయం సాధించారు. 2023లో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో టెన్షన్ లో పడ్డారు. ఎంతైనా మంత్రిగా పనిచేసిన నేత. ఆ దర్పం వేరు. కనుసైగలతో అధికారులను ఆదేశిస్తే ఆగమేఘాలమీద పనులు జరిగేవి. కాలం ఎప్పటికీ ఒకేలా ఉండదు. బండ్లు ఓడలు ఓడలు బండ్లు అన్నట్లు కాలం సాగుతుంది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆరు నెలలుగా గంగుల సైలెంట్ అయ్యారు. పార్టీ మారుతారు అని ప్రచారం జరుగుతోంది.వాస్తవానికి పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. అప్పట్లో దీన్ని గంగుల కొట్టి పారేశారు. ఎన్నికల ముగిసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆపరేషన్ ఆకర్ష్ పై దృష్టి పెట్టారు. ఇందులో భాగంగానే ఇన్నాళ్లు బీఆర్ఎస్కు కంచుకోటగా ఉన్న కరీంనగర్ జిల్లాలో ఆ పార్టీని దెబ్బతీసే స్ట్రాటజీకి పదును పెడుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో తొలి వికెట్ పడగొట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అత్యంత సన్నిహితుడు, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. నెక్ట్స్ టార్గెట్ గంగుల కమలాకర్ అని పొలిటికల్ సర్కిల్లో టాక్ నడుస్తున్నది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత గంగుల ముభావంగా ఉంటున్నారు. పార్టీ మారతారని ప్రచారం జరిగింది. కరీంనగర్లో గంగుల అనుచరులపై భూకబ్జా కేసులు నమోదయ్యాయి. ఇప్పటికే కొందరు జైలుకెళ్లారు. దీంతో పార్టీ మారితేనే మంచిదని ఒత్తిడి వచ్చిందట. ఎక్కడ డైరెక్ట్ గా చెప్పలేదు. ఇంటర్నల్ సర్కిల్లో టాక్ నడిచింది. చేరికలపై ప్రస్తావించిన కార్పొరేటర్లతో ఆగస్టులో ఏదైనా జరగవచ్చు అని చెప్పారట. తెలంగాణ పటిష్టతపై బిజెపి ఆలోచన ఎలా ఉందో తెలియదని, రెండు నెలల వరకు ఆగుదామని చెప్పినట్లు పొలిటికల్ సర్కిల్లో వినిపించింది. ఇదే సమయంలో కాంగ్రెస్ కి వెళ్తే కొత్తగా ఒరిగేదేమి ఉంటుందని నిర్వేదం వ్యక్తం చేశారట. అందులోకి వెళ్లిన మంత్రి పదవి ఇవ్వరు కదా అని కార్యకర్తల సమావేశంలో ప్రస్తావించడం గమనించదగ్గ విషయం.ఇటీవల మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఒక మాజీ మంత్రి కాంగ్రెస్ లోకి వస్తారని మీడియా చిట్ చాట్ లో హింట్ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో గెలిచిన మాజీ మంత్రులు ఇద్దరే. అందులో ఒకరు కేటీఆర్ మరొకరు గంగుల కమలాకర్. గంగుల కాంగ్రెస్ లో చేరుతారని ప్రచారం బలంగా జరిగింది. విలేకరులు అడిగితే మాత్రం కాంగ్రెస్లో చేరే ఉద్దేశం లేదు అని స్పష్టం చేశారు. ఆ అవసరం కూడా లేదని చెప్పారు. ఇటీవల కార్పొరేటర్లను తీసుకొని ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కలిశారు. కాంగ్రెస్ ఉచ్చులో పడవద్దని, భవిష్యత్ మనదేనని భరోసా కల్పించారు కేసీఆర్. అధైర్యపడవద్దని ప్రజల పక్షాన నిలబడి కొట్లాడాలని చెప్పారట. ఆ తర్వాత కూడా పార్టీ మారే అంశంపై ప్రచారం ఆగలేదు. కాంగ్రెస్కు చెందిన కీలక నేత కరీంనగర్ కు వస్తే గంగుల కమలాకర్ ఇంట్లోనే భోజనం చేసేవారని, దీంతో గంగులను కాంగ్రెసులోకి ఆహ్వానించేందుకే సీఎం రేవంత్ రెడ్డి రాయబారం పంపారనే చర్చ సాగింది ఈనెల 23న కేసీఆర్ ను కలిసిన తర్వాత గంగుల వారం రోజులపాటు ఫారిన్ టూర్ వెళ్లారు. ఇక్కడికి వచ్చిన తర్వాత ఏమి జరుగుతుందో వేచి చూడాలి. ప్రస్తుతానికి పార్టీ మారే ఉద్దేశం లేదన్న గంగుల కమలాకర్ భవిష్యత్తులో ఇదే మాటకు కట్టుబడి ఉంటారో లేదో చూడాలి మరి. రాజకీయంలో ఏదైనా సాధ్యమే..

# ఇండియాకు ప్రభాకరరావు..?

**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ప్రభాకర్ రావు ఇండియాకు వస్తున్నట్టు కొన్ని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ నెల 26వ తేదీతో ప్రభాకర్ రావు వీసా గడువు ముగియనున్నట్టు ఆయన తరఫు న్యాయవాదులు కోర్టులో ఇది వరకే తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావును విచారించడానికి పోలీసులు చాలా రోజులుగా ఎదురుచూస్తున్నారు. ఒక వేళ ప్రభాకర్ రావు ఇండియాలో అడుగుపెడితే.. మరుక్షణమే పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉన్నది. ఆయనను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌లోకి తీసుకోవడానికి సిట్ అధికారులు సిద్ధంగా ఉన్నారు. అయితే, అనారోగ్యం కారణంగా వీసా గడువును ప్రభాకర్ రావు పెంచుకునే అవకాశాలూ లేకపోలేవు. ఇందుకోసం ఆయన ప్రయత్నిస్తున్నట్టూ తెలుస్తున్నది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫోన్ ట్యాపింగ్ కేసు కలకలం రేపింది. ఎస్ఐబీ పోలీసులు అసాంఘిక శక్తులపై నిఘా పెట్టడం కంటే కూడా వేరే వారిపై నిఘా పెట్టినట్టు ఆరోపణలు వచ్చాయి. అప్పటి ప్రభుత్వ పెద్దలు రాజకీయ ప్రత్యర్థులపై నిఘా కోసం, ఎన్నికల్లోనూ ప్రత్యర్థులకు అడ్డంకులు సృష్టించడానికి వీరిని ఉపయోగించినట్టు వార్తలు ఉన్నాయి. అంతేకాదు, వ్యాపారవేత్తలు, ప్రైవేటు వ్యక్తుల జీవితాల్లోకి కూడా ఫోన్ ట్యాపింగ్ చేసి పలువురు పోలీసు అధికారులు తొంగిచూసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.ఈ కేసులో ప్రధాన నిందితుడిగా మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు ఉన్నారు. అయితే, ఆయన అనారోగ్య కారణాల రీత్యా అమెరికాకు వెళ్లినట్టు తెలిసింది. మరికొంత కాలం అమెరికాలోనే చికిత్స తీసుకోవాల్సి ఉంటుందని, ఆ తర్వాత తెలంగాణకు తిరిగి వచ్చి దర్యాప్తునకు సహకరిస్తానని ఆయన సన్నిహితులకు చెప్పినట్టు వార్తలు వచ్చాయి. కానీ, ఆయన తిరిగి రాలేదు. ఈ నేపథ్యంలోనే ప్రభాకర్ రావును విదేశీ దర్యాప్తు సంస్థల సహాయంతో పట్టుకుని స్వదేశానికి తీసుకురావాలనీ పోలీసులు భావించారు. ఇందుకోసం రెడ్ కార్నర్ నోటీసులు కూడా జారీ చేశారు. ప్రభాకర్ రావుతోపాటు శ్రవణ్ కుమార్‌కు కూడా నోటీసులు జారీ చేశారు. కానీ, ప్రభాకర్ రావును విచారించే విషయంలో పురోగతి సాధించలేకపోయారు. కోర్టులో ఆయన తరఫు న్యాయవాదులు వెల్లడించిన వివరాల ప్రకారం ఈ రోజు ఆయన ఇండియాకు తిరిగి రావాలి. ఒక వేళ వీసా గడువు పెంచుకుంటే.. పోలీసులు ఏం నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పటికి సస్పెన్స్.ఇది వరకే ఈ కేసులో ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్ రావులను పోలీసులు విచారించారు. ఈ విచారణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక విషయాలను పోలీసులు రాబట్టారు. అయితే, ఈ వ్యవహారంలో కీలక సూత్రధారిగా భావిస్తున్న ప్రభాకర్ రావు విచారణపై ఉత్కంఠ నెలకొంది

# గనులపై కిం కర్తవ్యం...

**హైదరాబాద్ :** బొగ్గు గనుల వేలంపై కేంద్రం పట్టుబడుతోంది తెలంగాణలో గనుల వేలంపై కేంద్రం ఘాటుగా స్పందించింది. గత తొమ్మిదేళ్లుగా తెలంగాణ సర్కార్ ఒక్క మినరల్ బ్లాక్ ను కూడా వేలం వేయలేదని కేంద్ర గనుల శాఖ పేర్కొంది. అందుకే జూన్ 30 నాటికి కనీసం ఆరింటికయినా వేలం పూర్తి చేయాలని స్పష్టం చచేసింది. ఓ పక్క కేంద్రం తీరును రాష్ట్ర కాంగ్రెస్ దుయ్యబడుతుండగా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది కేసీఆర్ తీరు. అంతేకాదు బొగ్గు గనుల వేలం విషయంలో బీఆర్ఎస్ డబుల్ డ్రామాను ఇప్పుడు జనం గమనిస్తున్నారు. పదేళ్ల క్రితం అధికారంలోకి వచ్చీ రాగానే బీఆర్ఎస్ 80 మిలియన్ టన్నుల నిక్షేపాలు ఉన్న అది పెద్ద తాడిచెర్ల బొగ్గు గనిని ఏఎంఆర్ అనే ఓ ఆంధ్రాకంపెనీకి 30 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చేశారు కేసీఆర్. సింగరేణికి అది కోలుకోలేని దెబ్బ తీసినట్లయింది. 2015లో అప్పటి మోదీ ప్రభుత్వం తెచ్చిన మినరల్స్ అండ్ మైన్స్ చట్ట సవరణకు పార్లమెంట్ లో బీఆర్ఎస్ మద్దతు కూడా ఇచ్చింది. గతేడాది కూడా కోయగూడెం, సత్తుపల్లి ఓసీపీలకు వేలం పెడితే సింగరేణిని నాటి బీఆర్ఎస్ సర్కార్ వేలంలో పాల్గొనకుండా చేయడంతో రెండు ప్రైవేటు కంపెనీలు వాటిని దక్కించుకున్నాయి. పైగా ఆ రెండు సంస్థలు కూడా గులాబీ బాస్ కు కావలసిన వారికే దక్కాయనే ఆరోపణలు ఉన్నాయి.

నోటిఫై చేసిన 11 గనుల్లో కనీసం ఆరింటికైనా ఈ నెల 30వ తేదీలోగా వేలం ప్రక్రియను పూర్తి చేయాలని ఈ నెల 16న కేంద్ర గనుల శాఖ నుంచి రాష్ట్రానికి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇంత తక్కువ డెడ్‌లైన్‌తో కేంద్రం ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నదనే కోణం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆరాతీసింది. దీంతో కేసీఆర్ ప్రభుత్వ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కేంద్రం నుంచి వచ్చిన తాజా ఉత్తర్వుల అనంతరం వేలం ప్రక్రియను ఆపడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకోవడంలేదంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో అప్పటి వాస్తవం వెలుగులోకి రావడం గమనార్హం. గనుల వేలానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది, స్పష్టమైన నిర్ణయం తీసుకున్నదీ రాష్ట్ర ప్రభుత్వమే అనేది ఇప్పుడు కీలకంగా మారింది.అప్పట్లో కేసీఆర్ సర్కార్ కేంద్రంలోని మోదీ సర్కార్ కు అనుకూలంగా ఉన్నందునే ఇప్పుడు వేలం ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశిస్తూ డెడ్ లైన్ విధించాల్సి వచ్చిందని కాంగ్రెస్ చెబుతోంది.

రాష్ట్రంలో విలువైన ఖనిజ సంపదను కాపాడుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్న సమయంలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బయటపడడంతో దానికి ప్రత్యామ్నాయం ఏంటనేది ఇప్పుడు అధికారులకు సవాలుగా మారింది. బొగ్గు గనులతో పాటు తెలంగాణలోని ఖనిజ సంపదను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం చేసిందనే ఆరోపణలకు ఈ అంశాలు బలం చేకూరినట్లయింది. ఖనిజ సంపదను ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టేందుకే అప్పట్లో కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారన్నది బహిర్గతమైంది. వాస్తవాలు ఇలా ఉండగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం.. కొత్తగా ఇప్పుడే బొగ్గు గనులను వేలం వేస్తున్నట్లు, అందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తున్నట్లు చేస్తున్న ట్వీట్లపై కార్మికులతో పాటుకార్మిక సంఘాల నేతలు మండిపడుతున్నారు. బొగ్గు గనులపై బీఆర్ఎస్ది డబుల్ గేమ్ అని ఫైర్ అవుతున్నారు.

## సోషల్ మీడియా వేదికగా

# ఇండియా కూటమి

**హైదరాబాద్ :** దేశంలో 18వ లోక్‌సభ ఎన్నికలు ముగిశాయి. వరుసగా మూడోసారి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడింది. మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే విపక్ష ఇండియా కూటమి అధికార ఎన్డీఏపై యుద్ధం మొదలు పెట్టింది. వాస్తవానికి ఇటీవలి ఎన్నికల్లో బీజేపీ ఎంపీ సీట్లు తగ్గాయి, అదే సమయంలో కాంగ్రెస్ సీట్లు పెరిగాయి. ఇండియా కూటమి బలం పుంజుకుంది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల నాటికి బీజేపీని బలహీన పర్చడమే లక్ష్యంగా ఇండియా కూటమి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది.బీజేపీకి బలంగా భావించే సోషల్ మీడియానే ఇప్పుడు ఇండియా కూటమి వేదికగా చేసుకుంది. సైలెంట్‌గా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రచారం మొదలు పెట్టింది. ఇటీవల ఐఆర్‌సీటీసీ కొత్త నిబంధనలు అంటూ విస్తృతంగా ప్రచారం చేసింది. వ్యక్తిగత ఖాతా ఉన్నవారు ఇతరులకు టికెట్ బుకింగ్ చేస్తే జైలుకు వెళ్తారని సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేశారు. అయితే దీనిపై రైల్వే శాఖ వివరణ ఇచ్చుకుంది. ఇందులో వాస్తవం లేదని, తప్పుడు వార్తలు నమ్మొద్దని సూచించింది. కానీ, అప్పటికే ప్రజల్లో కేంద్రంపై ఆగ్రహం వ్యక్తమైంది.ఇక సోషల్ మీడియా వేదికగానే జీఎస్టీపైనా ప్రచారం మొదలు పెట్టారు. గతంలో కూడా అనేక రకాల పన్నులు ఉండేవి. కానీ, కేంద్రం ఈ పన్నులన్నీ కలిసి జీఎస్టీ పేరుతో ఒకే గాటికి తెచ్చింది. దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలు చేస్తోంది. కానీ, దీనిపై విపక్ష ఇండియా కూటమి ఇప్పుడు కేంద్రం భారీగా పన్నులు విధిస్తోందని ప్రచారం మొదలు పెట్టింది. గతంలో వేర్వేరు పన్నులు కట్టినా అవి మనకు తెలిసేవి కావు. కానీ బీజేపీ జీఎస్టీ విధానంతో పౌరులు ఎంత పన్ను చెల్లిస్తున్నార్న విషయం తెలిసేలా చేసింది. దీనినే ఇపుపడు విపక్ష కూటమి తమకు అనుకూలంగా మార్చుకుంటోంది. కేంద్రం జీఎస్టీ రూపంలో భారీగా పన్నులు వసూలు చేస్తోందని ప్రచారం చేస్తున్నాయి. తద్వారా కేంద్రంపై విషం చిమ్మే ప్రయత్నం జరుగుతోంది.ఇక కేంద్రం వసూలు చేస్తున్న టోల్ ట్యాక్స్‌పైనా విపక్షాలు ప్రచార జోరు పెంచాయి. ఎన్నికలు ముగిసిన వెంటనే జూన్ 1 అర్ధరాత్రి నుంచి టోల్ చార్జీలు 5 శాతం పెరిగాయి. దీంతో ఇప్పుడు దీనిని కూడా విపక్ష కూటమి తనకు అనుకూలంగా, కేంద్రంపై వ్యతిరేకంగా ప్రచారం చేసుకుంటున్నాయి. అటల్‌బిహారి వాజ్‌పేయి అమలు చేసిన స్వర్ణ చతుర్భుజి పథకంలో భాగంగా ప్రధాని మోదీ రోడ్ల విస్తరణకు అనేక చర్యలు చేపట్టారు. మోదీ ప్రధాని అయ్యాక వేల కిలోమీటర్ల రోడ్లు విస్తరణకు నోచుకున్నాయి. గతంలో ఉన్న గతుకుల రోడ్లు కనిపించడం లేదు. దూర భారం చాలా వరకు తగ్గింది. రెండు మూడు గంటల్లోనే వందల కిలోమీటర్లు ప్రయాణించ గలుగుతన్నారు. సౌకర్యాలు మెరుగుపర్చిన నేపథ్యంలో రహదారుల నిర్వహణకు అయ్యే చార్జీలను కూడా కేంద్రం వాహనదారుల నుంచే వసూలు చేస్తుంది. అందుకే రోడ్లు అందరికీ సౌకర్యంగా ఉంటన్నాయి. పెరుగుతున్న రేట్లకు అనుగుణంగా టోల్ చార్జీలను కూడా కేంద్రం సవరిస్తోంది. దీనిని కూడా విపక్షం తమకు అనుకూలంగా ప్రచారం చేసుకుంటోంది.ఇలా అనేక కార్యక్రమాలపై కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని విపక్ష పార్టీలు సోషల్ మీడియా వేదికగా మెల్లిగా జనంలోకి చొప్పిస్తున్నాయి. ఉన్నఫలంగా ప్రభుత్వానికి ఏమీ కాకపోయినా.. రాబోయే రోజుల్లో ఇవి బీజేపీకి నష్టం కలిగిస్తాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# నీట్... డార్క్ వెబ్ సైట్‌కు లింకేంటీ...

**హైదరాబాద్ :** : జూన్ 18న యూజీసీ నిర్వహించిన నెట్ పరీక్ష పత్రం ఆదివారం(జూన్ 16న) లీక్ చేసినట్లు సీబీఐ గుర్తించింది. ఆ తర్వాత దానిని ఎన్‌క్రిప్టెడ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం డార్క్‌నెట్‌లో అమ్మకానికి ఉంచారని పేర్కొంది. ప్రాథమిక దర్యాప్తులో ఈ విషయాలను గుర్తించింది. నెట్‌లో అక్రమాలు జరిగాయని కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో పనిచేసే భారతీయ సైబర్ నేర విచారణ సమన్వయ కేంద్రానికి చెందిన జాతీయ సైబర్ నేర హెచ్చరికల విశ్లేషణ విభాగం కూడా యూజీసీకి నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక ఆధారంగానే యూజీసీ నెట్ పరీక్షను రద్దు చేసింది. అయితే ఇప్పుడు ఈ ఎన్‌క్రిప్టెడ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. డార్క్‌నెట్ అంటే ఏమిటి అది ఎలా పనిచేస్తుంది అనే వివరాలు తెలుసుకుందాం..డార్క్ నెట్‌ను డార్క్ వెబ్ అని కూడా పిలుస్తారు. ఇది రహస్య వెబ్‌సైట్‌ల కేంద్రం. దీనిని ఎన్‌క్రిప్టెడ్ ఛానెల్‌ల ద్వారా మాత్రమే యాక్సెస్ చేస్తారు. ప్రత్యేకమైన వెబ్ బ్రౌజర్ ద్వారా మాత్రమే యాక్సెస్ చేసే ఇంటర్నెట్ సైట్‌ల సముదాయం. ఇంటర్నెట్ కార్యకలాపాలను రహస్యంగా ఉంచడానికి దీనిని ఎక్కువగా ఉపయోగిస్తారు.డార్క్ వెబ్ ఆనియన్ రూటర్ ద్వారా రహస్యంగా పనిచేస్తుంది. రహస్య కమ్యూనికేషన్‌ను ప్రారంభించడానికి ఉచిత, ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్. దొంగిలించడానికి ఉపయోగిస్తారు. డార్క్‌నెట్ దాని ఎండ్?టు?ఎండ్ ఎన్‌క్రిప్షన్ కారణంగా అందరూ చూడలేరని నిపుణులు అంటున్నారు. డార్క్‌నెట్ టోర్, ఫ్రీనెట్, ఐ2పి, టెయిల్స్ వంటి ప్రత్యేక బ్రౌజర్ల ద్వారా మాత్రమే యాక్సెస్ చేయవచ్చు. టోర్ వంటి గోప్యత?కేంద్రీకృత బ్రౌజర్ ప్రాక్సీ సర్వర్ల ద్వారా వెబ్‌పేజీ అభ్యర్థనలను రూట్ చేస్తుంది. దీంతో బ్రౌస్ చేసినవారి ఐపీ అడ్రస్‌లను కూడా గుర్తించలేం.డార్క్‌నెట్ నిషేధిత వస్తువుల అమ్మకం, కొనుగోలు కోసం ఉద్దేశించిన ఒక రహస్య వేదికగా మారింది. డ్రగ్స్, ఆయుధాలు, అశ్లీల కంటెంట్, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు. అనామక కవర్‌ను అందించగల సామర్థ్యం కారణంగా, ప్లాట్‌ఫారమ్ ప్రతీ రకమైన చట్టవిరుద్ధ కార్యకలాపాలలో వ్యవహరించే నేరస్థులకు సురక్షితమైన స్వర్గధామంగా మారింది. బిట్‌కాయిన్ వంటి క్రిప్టోకరెన్సీల పరిణామంతో విషయం సంక్లిష్టంగా మారుతుంది. ఇది పూర్తిగా చట్టపరమైన కారణాల కోసం గోప్యత అవసరమయ్యే వ్యక్తులచే కూడా ఉపయోగించబడుతుంది.భారతదేశంతో సహా అనేక దేశాలలో డార్క్‌నెట్ బ్రౌజర్లు చట్టవిరుద్ధం కానప్పటికీ, వాటి ఉపయోగం తరచుగా కార్యకలాపాలను దాచిపెట్టే ఉద్దేశాన్ని సూచిస్తుంది. బ్లాక్ చేయబడిన సోషల్ మీడియా లేదా డార్క్‌నెట్‌లో నిషేధించబడిన వెబ్‌సైట్‌లను యాక్సెస్ చేయడం వలన ప్రభుత్వ అధికారుల నుంచి చట్టపరమైన పరిణామాలకు దారితీయవచ్చు.నెట్ పేపర్ పరీక్షకు మూడు రోజుల ముందే డార్క్ నెట్‌లో లీక్ అయినట్లు గుర్తించిన నేపథ్యంలో ఇప్పుడు నీట్ పరీక్షలో అవకతవకలకు కూడా డార్క్ నెట్‌కు సంబంధం ఉండి ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకవైపు నీట్ అవకతవకలపై దుమారం కొనసాగుతున్న సమయంలోనే నెట్ పేపర్ లీక్‌కు సంబంధించి షాకింగ్ నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో కేంద్రం నెట్ పేపర్ లీక్‌పై దర్యాప్తు చేస్తున్నట్లుగా నీట్ అవకతవకలపై దర్యాప్తు చేయించడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# కస్తూర్బా విద్యార్థినిలకు అస్వస్థత

**పరిగి** వికారాబాద్ జిల్లా పరిగి మండలం నస్కల్ గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలో విషాదం చోటుచేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతి అమ్మయికి వాళ్ల ఆరోగ్యం రిత్య ఐరన్ పోలిక్ యాసిడ్ క్యాప్సూల్ ఇవ్వలని పూనుకుంది. అందులో భాగంగా జిల్లా వ్యప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టల్లో ఐరన్ పోలిక్ యాసిడ్ క్యాప్సూల్ ఇచ్చారు. మధ్యాహ్నం ఇచ్చిన ఐరన్ పోలిక్ యాసిడ్ క్యాప్సూల్ వేసుకున్న విద్యార్థులలో 30 మంది విద్యార్థినిలకు అస్వస్థతకు గురైయ్యారు. వాందరిని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనం సహాయంతో తరలించారు.ట్రీట్మెంట్ అనంతరం కొంత మంది చికిత్స తర్వాత విద్యార్థినిలు కోలుకుంటున్నారు.ముగ్గురు విద్యర్థినీలకు ఆక్సిజన్ తో చికిత్స అందిస్తున్న వైద్యులు.ఇది మెడిసిన్ వేసుకోవడంవల్లా లేదా ఫుడ్ ఫైజన్ వల్లా అనే పనిలో పడ్డారు వైద్యులు. మెడిసిన్ మధ్యాహ్నం వేసుకుంటే రాత్రి సమయంలో ఎందుకు అస్వస్థతకు గురవుతారు ఫుడ్ సరిగ్గా లేకే ఈవిధంగా జరిగిందంటున్నారు పిల్లలా తల్లిదండ్రులు. పిల్లలందరు ఆసుపత్రి పాలైఇంత ఇబ్బందులు ఎదుర్కోంటుంన్నా కనీస సమాచారం ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

# బెజవాడలో దారుణం...

## - ప్రేమ కాదన్నాడని... ప్రియురాలి తండ్రి హత్య

**విజయవాడ :** విజయవాడలోని బృందావన్ కాలనీలో జరిగిన హత్య జిల్లానో షేక్ చేస్తోంది. ప్రేమకు అడ్డుగా ఉన్నాడన యువతి తండ్రిని అత్యంత పాశవికంగా చేసిన హత్య రాజధాని ప్రాంతంలోనే హాట్‌టాపిక్‌గా మారింది.బృందావన్ కాలనీ చెరువు సెంటర్‌కు చెందిన కె.శ్రీరామచంద్రప్రసాద్ కిరాణాదుకాణం నడుపుతున్నాడు. ఆయనకు ఓ కుమార్తె ఉంది. ఆమె పేరు దార్శని. ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతోంది. విద్యాధరపురానికి చెందిన గడ్డం శివమణికంఠ ఓ ప్రైవేట్ స్కూల్‌లో పీఈటీగా పని చేస్తున్నాడు. వీళ్లిద్దరికి ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది హత్యకు దారి తీసింది. నాలుగేళ్ల క్రితం మణికంఠకు, దార్శని ఇన్‌స్టాలో పరిచయమైంది. ఆ పరిచయం ప్రేమగా మారింది. మణికంఠతో కుమార్తె తిరుగుతుందని తెలుసుకున్న కె.శ్రీరామచంద్రప్రసాద్ బాధపడ్డాడు. కుమార్తెను పిలిచి బుద్ధిగా చదువుకోవాలని ఇప్పుడున్న ఆకర్ష తర్వాత ఉండదని హితబోధ చేశాడు. కుమార్తెకు హితబోధన చేసిన కె.శ్రీరామచంద్రప్రసాద్ మణికంఠను పిలిచి అవే మాటలు చెప్పాడు. తన బిడ్డతో తిరగొద్దని సర్ధి చెప్పాడు. అది జరిగిన తర్వాత దార్శని మణికంఠతో మాట్లాడటం మానేసింది. అయినా మణికంఠ ఆమె వెంట పడటం మానలేదు. పెళ్లి చేసుకోవాలంటూ ఒత్తిడి చేస్తూ వచ్చాడు. మణికంఠ ప్రవర్తనతో విసిగిపోయిన కె.శ్రీరామచంద్రప్రసాద్ ఫ్యామిలీ వాళ్ల ఇంట్లో పంచాయితీ పెట్టింది. కొంత మంది పెద్ద మనుషులను తీసుకెళ్లి తన బిడ్డ జోలికి రావద్దని చెప్పాలని మణికంఠ తల్లికి చెప్పారు. అసలు విషయం తెలుసుకున్న ఆ ఫ్యామిలీ షాక్‌కి గురైంది. అప్పటి నుంచి ఆ ఫ్యామిలీలో దీనిపైనే రోజూ గొడవలు జరుగుతూనే ఉన్నాయి. దార్శనిని దూరం చేయడంతో శ్రీరామచంద్రప్రసాద్‌పై మణికంఠ కసి పెంచుకున్నాడు. దీనికి తోడు ఇంట్లో విషయం చెప్పి తిట్టించడంతో మరింత కోపం రెట్టింపు అయింది. ఈ గొడవతోనే తన తల్లి ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఇక పగతో రగిలిపోయిన మణికంఠ గురువారం కాపు కాసి కె.శ్రీరామచంద్రప్రసాద్‌పై వేటు వేశాడు. కిరాణ దుకాణం కట్టేసి తండ్రీ కుమార్తె వస్తున్న టైంలో కాపు కాసి అటాక్ చేశాడు. తన బైక్‌తో వారి బైక్‌ను ఢీ కొట్టాడు. కింద పడిపోయిన శ్రీరామచంద్రప్రసాద్‌పై ఎటాక్ చేశాడు.చేతిలో ఉన్న కత్తిలో విచక్షరహింతగా నరికాడు. దార్శని ఎంత చెబుతున్నా వినిపించుకోలేదు. చివరకు ఆమెను కూడా చంపుతానని బెదిరించాడు. గొడవ సంగతి తెలుసుకొని స్థానికులు రావడంతో మణికంఠ పరారయ్యాడు. రక్తపు మడుగులో ఉన్న కె.శ్రీరామచంద్రప్రసాద్‌ను ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్టు వైద్యులు చెప్పారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ గవర్నర్‌కు స్వాగతం పలికిన మంత్రి నారా లోకేష్



**అమరావతి** సీఎం చంద్రబాబు ని మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చిన తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్ కి ఉండవల్లి నివాసం వద్ద మంత్రి నారా లోకేష్ సాదర స్వాగతం పలికారు. మంగళగిరి చేనేత శాలువాతో గవర్నర్ని సత్కరించారు తన నియోజకవర్గం మంగళగిరి చేనేతకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు మంత్రి నారా లోకేష్ ప్రతి సందర్భాన్ని వినియోగించుకుంటున్నారు.

# 30న డీఎస్సీ నోటిఫికేషన్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులంతా ఎప్పుడెప్పుడా అని మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈసారి మొత్తం 16,347 పోస్టులను భర్తీ చేయనున్నట్లు సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఏపీ సర్కార్ డీఎస్సీ ప్రకటనపై కీలక ప్రకటన వెలువరించింది. మెగా డీఎస్సీకి ముందే మరోసారి టెట్ నిర్వహిస్తామని చెప్పిన సర్కార్.. రెండు రకాల నోటిఫికేషన్లు విడుదల చేయాలని యోచిస్తోంది. అందులో మొదటిది టెట్‌తో కూడిన డీఎస్సీ నోటిఫికేషన్ కాగా, రెండోది ఇంతకు ముందే టెట్ పాసైన వారి కోసం నేరుగా మెగా డిఎస్సీకి మరో నోటిఫికేషన్ ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ నెల 30న రెండు డీఎస్సీ నోటిఫికేషన్లను ఏపీ ప్రభుత్వం విడుదల చేసే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించిన పరీక్షల షెడ్యూల్‌ను కూడా అదే రోజు వెల్లడించేందుకే ఏర్పాట్లు చేస్తున్నారు. నియామకాల ప్రక్రియను డిసెంబరు 10లోగా పూర్తి చేసి, జాయిన్ ఆర్డర్స్ కూడా అభ్యర్థులకు పంపిణీ చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో 80 శాతం పోస్టులను స్థానికులకే అవకాశం ఇచ్చేలా నోటిఫికేషన్‌ను రూపొందిస్తున్నారు. మిగిలిన 20 శాతం పోస్టులను నాన్ లోకల్ కింద భర్తీ చేసే అవకాశం ఉంది.సీఎం చంద్రబాబు సారథ్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ మెగా డీఎస్సీకి ఎలాంటి అవరోధాలు తలెత్తకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అర్హులైన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి వీలుగా ఈ మేరకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు మళ్లీ టెట్ పరీక్ష నిర్వహిస్తామని చెప్పిన సర్కార్ ఉన్నట్టుండి.. టెట్ కమ్ డీఎస్సీ అని యూటర్న్ తీసుకోవడంతో అభ్యర్థుల్లో గందరగోళం నెలకొంది. మెగా డీఎస్సీకి ముందే టెట్ పరీక్ష నిర్వహిస్తారని అంతా భావించారు. కానీ ఇప్పటికే టెట్ అర్హత పొందిన వారికి విడిగా.. కొత్తగా అర్హత సాధించవల్సిన వారికి మరొకటిగా రెండు డీఎస్సీ నోటిఫికేషన్లను వెలువరిస్తామంటోన్న విద్యాశాఖ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది.ఈనెల 30న 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడానికి ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. అనంతరం దరఖాస్తుల స్వీకరణ, వాటి పరిశీలన, పరీక్ష నిర్వహణ, దీంతో పాటే టెట్ నిర్వహణకు వీలుగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రతి జిల్లాలో 80 శాతం పోస్టులను స్థానికులకు ఇచ్చేలా, మరో 20 శాతం నాన్ లోకల్ అభ్యర్థులకు కేటాయించేలా నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు సమాచారం. 26 జిల్లాలకు కాకుండా.. 13 ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోస్టులను భర్తీ చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ఆపరేషన్ పెద్దిరెడ్డి...

**తిరుపతి :** జగన్ రాజకీయంగా దెబ్బతీశారు చంద్రబాబు. కూటమి కట్టి దారుణ పరాజయాన్ని చవిచూసేలా చేశారు. ఇంతటితో చంద్రబాబు దాహం తీరలేదు. ముందుగా జగన్ ఆయువుపట్టులపై దృష్టి సారించారు. ముల్లును ముల్లుతోనే తీయాలి.. కర్ర విరగకూడదు, పాము చావకూడదు అన్నట్టు.. జగన్ ని టచ్ చేయకుండానే.. ఆయన బలాలపై దృష్టి పెట్టారు చంద్రబాబు. వైసీపీలో నెంబర్ 2 గా భావిస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సినిమా చూపిస్తున్నారు.వైసీపీ ఆవిర్భావం తర్వాత జగన్ వెంట నడిచారు పెద్దిరెడ్డి. గత పది సంవత్సరాలుగా వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చారు. గత ఐదు సంవత్సరాలుగా అయితే.. పెద్దిరెడ్డి అంటే రాయలసీమ.. రాయలసీమ అంటే పెద్దిరెడ్డి అనేలా పరిస్థితి ఉండేది. చివరకు మాజీ సీఎం హోదాలో చంద్రబాబు కుప్పంలో పర్యటించాలన్నా పెద్దిరెడ్డి దయాదాక్షణ్యాలపై ఆధారపడే అంతటి పరిస్థితి వచ్చింది. చంద్రబాబు విపక్షనేతగా పుంగనూరులో అడుగుపెడతానంటేనే చుక్కలు చూపించారు పెద్దిరెడ్డి. అంగళ్లలో అరాచకమే సృష్టించారు. అంతటితో ఆగకుండా వందలాది మంది టిడిపి నేతలను అరెస్టు చేయించారు. రోజుల తరబడి జైల్లో మగ్గేలా చూశారు. చివరకు అవినీతి కేసులకు తోడు అంగళ్ళ కేసును చంద్రబాబు మెడకు చుట్టారు. ఇవన్నీ చంద్రబాబు మైండ్ లో ఉన్నాయి. అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపరేషన్ పెద్దిరెడ్డిని ప్రారంభించారు.చంద్రబాబు పేరుకే కుప్పం పర్యటన. సీఎం అయిన తర్వాత సొంత నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. రెండు రోజులపాటు అక్కడే గడిపారు. కానీ సింహభాగం పుంగనూరు నియోజకవర్గానికి కేటాయించారు. పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి అలియాస్ చల్లా బాబు తో పాటు టిడిపి నేతలు కుప్పం వచ్చారు. వారికి పలు సూచనలు చేశారు చంద్రబాబు. అయితే చంద్రబాబు ఇలా కుప్పం నుంచి బయటకు అడుగు పెట్టారో లేదో.. పుంగనూరులో ప్రకంపనలు మొదలయ్యాయి. పుంగనూరు మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాషా తో పాటు 12 మంది కౌన్సిలర్లు సైకిల్ ఎక్కారు. తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. మరికొందరు చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ పరిణామాలతో పెద్దిరెడ్డిలో ఒక రకమైన ఆందోళన ప్రారంభమైంది. ఇప్పటికే పెద్దిరెడ్డి కుమారుడు మిథున్ రెడ్డి బిజెపితో మంతనాలు ప్రారంభించారు. అయినా సరే పెద్దిరెడ్డి కుటుంబం విషయంలో చంద్రబాబు వెనక్కి తగ్గే పరిస్థితి కనిపించడం లేదు. ఒకప్పుడు పుంగనూరు గడ్డ నాది అంటూ సవాల్ చేసిన పెద్దిరెడ్డిని.. శాశ్వతంగా ఆ నియోజకవర్గానికి దూరం చేసేందుకు చంద్రబాబు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే పెద్దిరెడ్డి తో తనకు ఎదురైన అవమానాలకు బదులిచ్చేందుకు చంద్రబాబు గట్టిగానే ప్రయత్నాలు ప్రారంభించారు.

# పుంగనూరులో వైసీపీకి షాక్

**తిరుపతి :** వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి షాక్ తగిలింది. పుంగనూరు నియోజకవర్గం నుంచి టిడిపిలో చేరికలు పెరిగాయి. పుంగనూరు మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాషా తో పాటు 12 మంది కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. స్థానిక టిడిపి ఇన్చార్జ చల్లా రామచంద్రారెడ్డి సమక్షంలో వీరంతా తెలుగుదేశం పార్టీలో చేరారు. మరి కొంతమంది కౌన్సిలర్లు టిడిపిలో చేరేందుకు సిద్ధపడినట్లు సమాచారం. అదే జరిగితే పుంగనూరు మున్సిపల్ పీఠం తెలుగుదేశం పార్టీ ఖాతాలో చేరినట్టే.పుంగనూరు నుంచి సుదీర్ఘకాలం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నియోజకవర్గం ఆవిర్భావం నుంచి పెద్దిరెడ్డి కుటుంబం హవా నడుస్తోంది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దిరెడ్డి హవా చలాయించడం ప్రారంభించారు. ఒక్క పుంగనూరు కాదు రాయలసీమ నాలుగు జిల్లాల్లో పెద్దిరెడ్డి కను సన్నల్లో రాజకీయాలు నడిచేవి. చిత్తూరు జిల్లాను సైతం శాసించారు. ఈ నేపథ్యంలోనే కుప్పంలో చంద్రబాబును ఓడిస్తానని శపథం చేశారు. ఒక మాజీ సీఎం గా చంద్రబాబు కుప్పంలో అడుగుపెట్టలేని విధంగా వైసీపీ శ్రేణులు వ్యవహరించడం వెనుక పెద్దిరెడ్డి ఉన్నారన్నది బహిరంగ రహస్యం. అయితే ఏపీలో వైసిపి అధికారానికి దూరం కావడంతో పెద్దిరెడ్డికి సీన్ రివర్స్ అవుతోంది. ఆయన సామ్రాజ్యానికి బీటలు వారుతున్నాయి.వాస్తవానికి పోలింగ్ ముగిసిన తర్వాత పెద్దిరెడ్డి విదేశాలకు వెళ్లిపోయారని ప్రచారం జరిగింది. ఆయన కాంట్రాక్ట్ కంపెనీకి చెందిన యంత్రాలు, వాహనాలను అప్పట్లో దక్షిణాఫ్రికాకు తరలించినట్లు టాక్ నడిచింది. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దిరెడ్డి కనీసం మీడియాకు సైతం దొరకలేదు. జగన్ తర్వాత చంద్రబాబు సర్కార్కు పెద్దిరెడ్డి టార్గెట్ అవుతారని విశ్లేషణలు ఉన్నాయి. సరిగ్గా ఇటువంటి తరుణంలోనే పుంగనూరు మున్సిపల్ కార్యవర్గమంతా తెలుగుదేశం పార్టీలో చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇలా టిడిపిలో చేరిన కౌన్సిలర్లంతా వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయడం విశేషం. పేరుకే మున్సిపల్ చైర్మన్ అని.. పవర్ అంతా పెద్దిరెడ్డి వద్ద ఉండిపోయిందని అలిన్ భాష ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో మరి కొంతమంది వైసీపీ కౌన్సిలర్లు టిడిపిలో చేరతారని.. పుంగనూరు మున్సిపల్ కార్యాలయం పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు పుంగనూరు నియోజకవర్గంలో పర్యటించారు. అంతకుముందు కూడా పుంగనూరులో పర్యటిస్తుండగా వైసీపీ శ్రేణులు అరాచకాలు సృష్టించాయి. ఆ సమయంలోనే చంద్రబాబు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పుంగనూరు పుడింగు అంటూ పెద్దిరెడ్డిని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. తప్పకుండా పెద్దిరెడ్డి సామ్రాజ్యాన్ని కూలగొడతామని హెచ్చరించారు. ఇప్పుడు అన్నంత పని చేశారు. చంద్రబాబు కుప్పం పర్యటన ముగిసిందో లేదో.. పుంగనూరు మున్సిపల్ కార్యవర్గమంతా తెలుగుదేశం పార్టీలో చేరడం విశేషం.

# బృందావన్ కాలనీలో హత్య కలకలం



**విజయవాడ** విజయవాడ లోని సింధు భవన్ వద్ద కిరాణా షాపు వ్యాపారి హత్య కలకలం రేపింది. వ్యాపారి కుమార్తె ఓ యువకుడిని ప్రేమిస్తున్నట్టు సమాచారం. సదరు యువకుడిని మందలించడంతో హత్య చేసినట్టు అనుమానం. షాపు మూసి ఇంటికి వెళ్తున్న సమయంలో కత్తితో దాడి జరిగింది. దాంతో వ్యాపారి అక్కడికక్కడే మృతి చెందాడు. కృష్ణలంక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, దర్యాప్తు ప్రారంభించారు.

# 2029 మిత్రులెవరు..శత్రువులెవరు...

**విజయవాడ :** 024 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మేలి మలుపును తిప్పాయి. సూపర్ సీనియర్ అయిన చంద్రబాబు ముఖ్యమంత్రి అయి ఉండవచ్చు కానీ రాజకీయాల్ని మలుపు తిప్పింది. ఇప్పుడు ప్రభుత్వంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది యువనేతలే. కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు.. రాజకీయంగా ఎదురుదెబ్బలు తిన్నా ముందడుగు వేసిన వారు అనేక మంది యువనేతలు ఈ సారి అటు లోక్ సభలో.. ఇటు అసెంబ్లీలో అడుగు పెట్టారు. ముందు ముందు 1980 బ్యాచ్ పొలిటీషియన్లు అంతా సైడ్ కానున్నారు. యువత ముందుకు రానున్నారు. అది ఎమ్మెల్యే , ఎంపీల స్థాయిలోనే కాదు.. రాష్ట్రాన్ని నడిపేందుకు కూడా యువనేతలే పోటీ పడనున్నారు. అలాంటి వారిలో ముగ్గురు ఇప్పుడు మన ముందు ఉన్నారు. టీడీపీ యువనేత నారా లోకేష్, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి. రాజకీయాల్లో మిత్రుత్వం, శత్రుత్వం శాశ్వతం కాదు. అందరికీ అత్యున్నత స్థానానికి చేరాలని ఉంటుంది. అందుకే ఇప్పుడు ఉన్న మిత్రుత్వాల్ని, శత్రుత్వాన్ని పక్కన పెడితే.. భవిష్యత్ రాజకీయం ఎలా ఉంటుందని ఊహిస్తే.. ఊహకంతనంగా టఫ్‌గా ఉండబోతోందని అంచనా వేయవచ్చు. చంద్రబాబునాయుడు వయసు 74 ఏళ్లు, వచ్చే ఎన్నికల నాటికి 80 చేరుతుంది. ఎంత ఫిట్‌గా ఉన్నా.. వయసు మాత్రం మీద పడినట్లే. ఆయన రాజకీయంగా యాక్టివ్ గా ఉన్నా సరే తెలుగుదేశం పార్టీని నడిపించే ప్రత్యామ్నాయ నాయకుడ్ని తెరపైకి తేవాల్సిందే. ఇప్పటికే నారా లోకేష్ పార్టీపై పట్టు సాధించారు. ఎన్నో ట్రోలింగ్స్ ను ఎదుర్కొని యువగళం పాదయాత్ర ద్వారా పార్టీ విజయంలో తన వంతు పాత్ర నిర్వహించారు. ఇప్పటికీ నారా లోకేష్ వయసు కేవలం 41 సంవత్సరాలు మాత్రమే. ఆయన రాజకీయంగా తనను తాను ప్రూవ్ చేసుకునేందుకు రెడీగా ఉన్నారు. పరిపాలనా పరంగా.. పార్టీని క్రమబద్ధంగా నడిపించే విషయంలోనూ .. కష్టపడే అంశంలోనూ ఆయన నాయకత్వ లక్షణాలు నిరూపించుకున్నారు. ఓడిపోయిన మంగళగిరిలో.. తన సొంత సామాజికవర్గం లేనప్పటికీ 90వేలకుపైగా మెజార్టీతో గెలవడం అంటే... చిన్న విషయం కాదు. ఐదేళ్ల పాటు క్రమబద్ధంగా పని చేశారు. అలాంటి ప్రణాళికలు ఆయన వద్ద చాలా ఉన్నాయి. అయితే ఇప్పటికిప్పుడు తాను వారసుడ్ని అయిపోవాలని లోకేష్ కూడా అనుకోవడం లేదు. గెలుపులో క్రెడిట్ కోసం కూడా ఆశపడలేదు. వచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకుని తన ఇమేజ్ ను అంతకంతకూ పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. రాబోయే రోజుల్లో టాప్ స్పాట్ అంటే సీఎం పీఠానికి గట్టిగా పోటీ పడే నాయకుల్లో లోకేష్ ముందు వరుసలో ఉంటారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.రాజకీయాల్లోకి అందరూ వచ్చేది అత్యున్నత స్థానం చేరుకోవడానికే. పవన్ కల్యాణ్ మొదటి అడుగుల్లో తడబడి ఉండవచ్చు కానీ.. రాజకీయం ఎలా చేయాలో అర్థం చేసుకున్న తర్వాత ఆయన మొదటి అడుగు విజయవంతంగా వేశారు. ఇప్పుడు ఆయన డిప్యూటీ సీఎం అయ్యారు. కానీ రాబోయే రోజుల్లో తాను..తన పార్టీని ఆ స్థాయిలోనే ఉంచారని అనుకోరు. ఖచ్చితంగా ఎదగాలని అనుకుంటారు. ఆయన పార్టీ ఎదిగితే తమ పార్టీని తగ్గించుకోవాలని టీడీపీ అనుకోదు. అది వేరే రాజకీయం. ఇప్పటికిప్పుడు పవన్ ముందున్న లక్ష్యం.. తనను తాను మంచి పాలకుడిగా ప్రజల ముందు నిరూపించుకోవడం. తన చేతికి ముఖ్యమంత్రి పీఠం వచ్చినా సమర్థంగా పని చేస్తానని.. తనపై ఉన్న అంచనాలకు తగ్గట్లుగా పనితీరు కనబరుస్తానని అందరికీ చూపించగలగడం లక్ష్యం. అదే పనిలో ఉన్నారు. అలాగే పార్టీని బలోపేతం చేసుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకూ పవన్ కు పార్టీ ఉంది. లీడర్లు కానీ క్యాడర్ కానీ లేరు. అభిమానుల బలాన్ని.. పొత్తుల ద్వారా పూర్తి స్థాయిలో ప్రయోజనకరంగా మార్చుకోవడంలో సక్సెస్ అయ్యారు. ఇక ముందు పార్టీని .. క్యాడర్ ను..లీడర్లను డెలవప్ చేసుకోవాల్సి ఉంది. వచ్చే పదేళ్ల పాటు టీడీపీతో అనుబంధం కొనసాగాలని ఆయన ఎన్నికలకు ముందే చెప్పారు. అంటే ఆయన వచ్చే ఎన్నికల నాటికి కూడా టీడీపీతోనే కూటమితోనే ఉండాలనుకుంటున్నారు. రాజకీయంగా ఏం జరుగుతుందో చెప్పలేము కానీ..ముఖ్యమంత్రి పీఠాన్ని అందుకోవాలన్న కోరిక ఆయనలోనూ బలంగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లు లేదా పదేళ్ల తర్వాత చూస్తే.. ఆ సీటు కోసం పోటీ పడేవాళ్లలో పవన్ కల్యాణ్ అగ్రభాగంలో కనిపిస్తూనే ఉంటారు. అది సొంతంగా అయినా... లేకపోతే పొత్తుల ద్వారా అయినా సరే. యాభై ఐదేళ్ల పవన్ కల్యాణ్ బలమైన ప్రజెన్స్ లేని రాజకీయాలను వచ్చే ఇరవై ఏళ్ల పాటు ఊహించలేం. జగన్మోహన్ రెడ్డి తానే 2029లో సీఎం అని అనుకుంటున్నారు. ఆయనకు సీట్ల పరంగా ఎన్ని తక్కువ సీట్లు వచ్చినా ఓటింగ్ మాత్రం నలభై శాతం వచ్చింది. విపక్ష పార్టీలన్నీ కలిసి పోటీ చేయడం వల్ల కన్సాలిడేషన్ జరిగింది. అధికారంలో ఉన్న పార్టీకి పథకాలు.. ఇతర వర్గాల మద్దతు ఉంది. ఈ కారణంగా ఆయన బలమైన నేతగానే ఉన్నారు. అయితే ఇప్పటికే ఐదేళ్లు సీఎంగా చేశారు. ఆయన పనితీరుకు మైనస్ మార్కులు పడ్డాయి. వచ్చే ఎన్నికల్లో మరోసారి బలంగా ముందుకు వస్తానని అంటున్నారు. కానీ జగన్మోహన్ రెడ్డికి లోకేష్, పవన్ కల్యాణ్‌ల కన్నా ఎక్కువ సవాళ్లు ఉన్నాయి. ముందుగా పార్టీని కాపాడుకోవాలి. కేసుల నుంచి బయటపడాలి.. అంతకు మించి కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చే ముప్పును తప్పించకోగలగాలి. ఇటీవలి ఎన్నికల్లో రాయలసీమలో ఓటింగ్ సరళి చూస్తే.. దళిత ముస్లిం ఓట్లు భారీగా కాంగ్రెస్ కు పడ్డాయి. ఈ కారణంగా కడపసిటీ వంటి చోట్ల వైసీపీ అభ్యర్థులు పరాజయం పాలయ్యారు. తనకు ఉన్న అక్రమాస్తుల కేసులను తప్పించుకోవడం అంత సులువు కాదు. పదేళ్లకుపైగా ట్రయల్‌కు రావడం లేదని కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యే పరిస్థితి ఉంది. వాటి సంగతి త్వరగా తేల్చే సే అవకాశాలు ఉన్నాయి. గత ఐదేళ్ల పాలనలో మద్యం , ఇసుక, గనులు వంటి వాటి విషయాల్లో కొత్త విచారణలు జరగబోతున్నాయి. మరో వైపు పార్టీ నేతల్ని కాపాడుకోవాల్సి ఉంది. టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తే ఉత్తారంధ్ర ను?ంచి గుంటూరు వరకూ ఆ పార్టీల అభ్యర్థులకు వచ్చిన మెజార్టీలు చూస్తే.. వైసీపీ కోలుకోవం కష్టమన్న అభిప్రాయం వినిపిస్తోంది. అదే టీడీపీ, జనసేన వేర్వేరుగాపోటీ చేస్తే ఆ రెండు పార్టీల మధ్యనే పోరాటం జరుగుతుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అందుకే జగన్ ముందు వచ్చే ఐదేళ్లు ఎన్నో సవాళ్లు ఉంటాయి. వాటన్నింటినీ ఎదుర్కొంటూ నిలబగలిగితే... అత్యున్నత పీఠాన్ని దక్కించుకునే రేసులో ఆయన కూడా ఉంటారు. తనకు వయసు అయిపోలేదని సత్తువ ఉందని ఆయన క్యాడర్ కు చెబుతున్నారు. జగన్ వయసు 51 ఏళ్లే. ప్రస్తుతం చంద్రబాబు సీఎంగా ఉన్నారు. పవన్ డిప్యూటీ సీఎంగా ఉన్నారు. లోకేష్ కీలక శాఖల మంత్రిగా ఉన్నారు. కానీ ఆయన పవన్ కంటే ఎక్కువ పవర్స్ కలిగి ఉంటారని చెప్పాల్సిన పని లేదు. పవన్ కల్యాణ్ తన శాఖలకే పరిమితమవుతారు..కానీ లోకేష్ దాదాపు అన్ని శాఖల బాధ్యతలను అనధికారికంగా చూస్తారు. చంద్రబాబు పూర్తిగా పెట్టుబడులు..అమరావతి, పోలవరం వంటి వాటి మీద దృష్టి పెట్టవచ్చు. అయితే రాబోయే కాలంలో రాజకీయంలో తన పాత్రేమిటి అని పవన్ విశ్లేషించుకుంటే సీఎం పీఠానికి తనను తాను పోటీదారునిగా మార్చుకునేందుకు వీలైనంత వేగంగా పావులు కదిపే అవకాశం ఉంది. అది వచ్చే ఎన్నికల నాటికి జరుగుతుందా.. ఆ తర్వాత జరుగుతుందా అన్నది చెప్పలేము.

చంద్రబాబు రిటైరయ్యే పరిస్థితి వస్తే.. వచ్చే ఐదేళ్లకో పదేళ్లకో ఖచ్చితంగా సీఎం రేస్ ఉంటుంది. లోకేష్ సీఎం అయితే పవన్ లైట్ తీసుకోరు. తానే సీఎం కావాలనుకుంటారు. వీరికి పోటీగా జగన్మోహన్ రెడ్డి ఉండనే ఉంటారు. అందుకే భవిష్యత్‌లో జరగబోయే రాజకీయాల్లో ఎవరు మిత్రులు.. ఎవరు ప్రత్యర్థులు అన్నది అంచనా వేయడం ఇప్పుడు కష్టం. కానీ ఏపీ రాజకీయాల్లో మాత్రం బలమైన యువనేతల ముద్ర స్పష్టంగా కనిపించబోతోందని అనుకోవచ్చు.

# ఆ ఇద్దరికి ఎమ్మెల్సీ ఛాన్స్

**విజయవాడ :** ఏపీలో మరో ఎన్నిక జరగనుంది. రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి రామచంద్రయ్య, ఇక్బాల్ టిడిపిలో చేరారు. దీంతో వారిపై అనర్హత వేటు పడింది. ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. వచ్చే నెలలో ఎన్నిక నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు పై దృష్టి పెట్టారు చంద్రబాబు. డిప్యూటీ సీఎం పవన్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇద్దరు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఏపీలో కూటమి 166 స్థానాల్లో విజయం సాధించడంతో.. ఇక ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాలన్నీ కూటమి సొంతం చేసుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఏపీలో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీలకు సంబంధించి ఉప ఎన్నికలకు ఈసీ ఏర్పాటు చేస్తోంది. మరోవైపు అభ్యర్థుల ఎంపిక సైతం ఒక కులిక్కి వచ్చినట్లు సమాచారం. ఎన్నికల సమయంలో చాలామంది నేతలకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్సీల భర్తీ ప్రక్రియ పై కసరత్తు కొనసాగుతోంది. సూత్రప్రాయంగా అభ్యర్థుల విషయంలో ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పవన్ తో చర్చించి ఆయన ఆమోదం సైతం చంద్రబాబు తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. పవన్ కోసం సీటు త్యాగం చేసిన టిడిపి ఇన్చార్జ్ వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చంద్రబాబు అప్పట్లో హామీ ఇచ్చారు. అందుకే ఈసారి తొలి ఛాన్స్ ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. దీనికి పవన్ సైతం ఆమోదముద్ర వేసినట్లు సమాచారం. పవన్ కు పిఠాపురంలో భారీ మెజారిటీ దక్కడం వెనుక వర్మ కృషి ఉంది. అందుకే వర్మ విషయంలో పవన్ సైతం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో వర్మ అభ్యర్థిత్వం దాదాపు ఖరారు అయినట్టే.అయితే రెండు ఎమ్మెల్సీ పదవి పై తీవ్ర కసరత్తు జరిగింది. ముందుగా వంగవీటి రాధాకృష్ణ పేరు వినిపించింది. అయితే ఆయనకు తర్వాత చాన్స్ ఇద్దామని.. ఈసారి రాయలసీమ ముస్లిం నేతకు అవకాశం ఇస్తే బాగుంటుందని చంద్రబాబుతో పాటు పవన్ అభిప్రాయపడినట్లు సమాచారం. వైసీపీ నుంచి టీడీపీలోకి చేరే క్రమంలో పదవి కోల్పోయిన ఇక్బాల్ కే మరోసారి అవకాశం ఇవ్వాలనేది చంద్రబాబు ఆలోచనగా సమాచారం. ఇక్బాల్ అభ్యర్థిత్వంపై బిజెపి నేతల నుంచి సైతం అభిప్రాయాన్ని తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

ఇక్బాల్ అనంతపురం జిల్లా హిందూపురం నియోజకవర్గానికి చెందిన నేత. ఎన్నికల్లో వైసీపీ టికెట్ ను ఆశించారు. కానీ హై కమాండ్ నమ్మించి మోసం చేసింది. దీంతో ఆయన టిడిపిలోకి ఫిరాయించారు. ఆయనపై అనర్హత వేటు వేసింది వైసిపి. పదవి కోల్పోయిన ఇక్బాల్ కు మరో ఛాన్స్ ఇస్తే.. మైనారిటీలకు ఒక రకమైన సంకేతం వెళ్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.

# బృందావన్ కాలనీలో హత్య కలకలం

**విజయవాడ** నడిరోడ్డుపై నరికి నరికి ఓ వ్యాపారిని దారుణంగా హత్య చేశాడు ఓ యువకుడు. కన్న కుమార్తె ఎదురుగానే కర్కశంగా హతమార్చాడు. బృందావన్ కాలనీలో గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. భవానీపురంలోని చెరువు సెంటర్‌కు చెందిన కె.శ్రీరామచంద్రప్రసాద్ (56) బృందావన్ కాలనీలో కిరాణా షాపు నిర్వహిస్తున్నాడు. నిత్యం భవానీపురం నుంచి రాకపోకలు సాగిస్తున్నాడు. ఆయన కుమార్తె దార్శిని ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువు తోంది. విద్యాధరపురానికి చెందిన గడ్డం శివమణికంఠ విజ్ఞాన్ విహార్ స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. మణికంఠకు ఇన్‌స్టాలో దార్శినితో పరిచయం ఏర్పడింది. నాలుగేళ్లుగా ప్రేమించుకుంటు న్నారు. ఈ విషయం తెలిసిన శ్రీరామచంద్రప్రసాద్ కుమార్తెను హెచ్చరించాడు. బాగా చదువుకుని జీవితంలో స్థిరపడాలన్నాడు. తన కుమార్తె జోలికి రావద్దని మణికంఠను హెచ్చరించాడు. దీంతో కొద్దిరోజులుగా దార్శిని అతడిని పక్కనపెట్టింది. పెళ్లి చేసుకోవాలని మణికంఠ చేసిన ప్రతిపాదనను తిరస్కరించింది. దీనిపై శ్రీరామచంద్రప్రసాద్ కొంతమందిని తీసుకుని మణికంఠ ఇంట్లో పంచాయితీ పెట్టాడు. ఆ తర్వాత మణికంఠ ఇంట్లో రోజూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మణికంఠ తల్లి గురువారం ఇల్లు విడిచి వెళ్లిపోయింది. దీంతో మణికంఠ పగ పెంచుకున్నాడు. గురువారం శ్రీరామచంద్రప్రసాద్ కుమార్తెను తీసుకుని బృందావన్ కాలనీలోని కిరాణా షాపునకు వచ్చాడు. రాత్రి 9 గంటల సమయంలో షాపు మూసేసి ఇద్దరూ ఇంటికి బయల్దేరారు. పగతో రగిలిపోతున్న మణికంఠ కత్తి తీసుకుని బృందావన్ కాలనీకి వచ్చాడు. షాపునకు 100 మీటర్ల దూరంలో ఉన్న ఓ చెట్టు కింద నిలబడ్డాడు. తండ్రీకూతుళ్లు స్కూటర్‌పై వస్తుండగా, ఎదురుగా వెళ్లి బైకుతో ఢీ కొట్టాడు. కిందపడిపోయిన శ్రీరామచంద్రప్రసాద్‌పై కత్తితో వేటు వేశాడు. రోడ్డుపై పడిన తండ్రిని దార్శిని పక్కకు తీసుకెళ్లి కూర్చోబెట్టగానే మళ్లీ నరికాడు. దార్శిని ఎంత ఆపినా విచక్షణ లేకుండా నరికాడు. ఆ తర్వాత ఆమెను బెదిరించాడు. తనతో తిరిగిన వీడియోలు సోషల్ మీడియాలో పెడతానని హెచ్చ రించాడు. చుట్టుపక్కల వారు రాగానే పరారయ్యాడు. శ్రీరామచంద్రప్రసాద్‌ను వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహాన్ని ప్రభుత్వాసు పత్రి మార్చురీకి తరలించారు. కేసును కృష్ణలంక ఇన్‌స్పెక్టర్ ఆకుల మురళీకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

# చిన్నమ్మకు కలిసి రాని కాలం

**విజయవాడ :** కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చింది. ఎన్నికలకు ముందుగానే కూటమి ఏర్పడటంతో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో పదవుల పంపిణీ జరిగిపోయింది. కేంద్ర, రాష్ట్ర కేబినెట్ లో అన్ని పార్టీలకూ అవకాశం కల్పించారు కేంద్ర ప్రభుత్వంలో జనసేనకు అవకాశమివ్వకపోయినా కూటమిలోని టీడీపీకి మాత్రం రెండు పదవులు లభించాయి. తెలంగాణలో ఎనిమిది స్థానాలను గెలవడంతో ఇద్దరికి మంత్రి పదవులు దక్కాయి. ఏపీలో మూడు పార్లమెంటు స్థానాలు దక్కడంతో ఒకే ఒక్కరికి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. ఇక శాసనసభ ఎన్నికల్లో బీజేపీ నుంచి ఆరుగురు గెలిచినా ఒక్కరికే రాష్ట్ర కేబినెట్ లో చోటు దక్కింది.

ఈ లెక్కలన్నీ ఏం చెబుతున్నాయంటే... బలాబలాలను బట్టి, సామాజికవర్గాలను ప్రధానంగా తీసుకుని కేబినెట్ లో స్థానం కల్పించారు. అయితే ఎన్నికల ముందు నుంచి కూటమి ఏర్పాటు కాకమునుపే ఈసారి దగ్గుబాటి పురంద్రీశ్వరి విజయం సాధిస్తే ఖచ్చితంగా కేంద్ర మంత్రి పదవి లభిస్తుందని ప్రచారం పెద్దయెత్తున జరిగింది. ఎందుకంటే ఆమె రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలుగా కూడా ఉన్నారు. తెలంగాణలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి మంత్రి పదవి దక్కడంతో ఏపీలోనూ అదే ఫార్ములాను బీజేపీ కేంద్ర నాయకత్వం అనుసరిస్తుందని అందరూ అనుకున్నారు. కానీ కేంద్ర కేబినెట్ లో పురంద్రీశ్వరికి స్థానం దక్కలేదు. అనూహ్యంగా నరసాపురం నుంచి తొలిసారి విజయం సాధించిన భూపతిరాజు శ్రీనివాసవర్మకు కేబినెట్ పదవి లభించింది. ఇది ఎవరూ ఊహించని విషయం. ఆయన కూడా ఊహించలేదు. తొలిసారి గెలిచిన తనకు కేంద్ర మంత్రి పదవి ఎందుకు వస్తుందని ఆయన భావించి ఉండవచ్చు కానీ ఏపీ సామాజిక పరిస్థితుల దృష్ట్యా పురంద్రీశ్వరికి కేంద్ర కేబినెట్ లో స్థానం దక్కలేదని చెబుతున్నారు.

తెలుగుదేశం పార్టీ నుంచి కేంద్ర మంత్రులు పొందిన వారిలో పెమ్మసాని చంద్రశేఖర్ కమ్మ సామాజికవర్గం కావడంతో అదే సామాజికవర్గానికి మరో కేంద్ర మంత్రి పదవి ఎందుకు ఇవ్వడం అని నాయకత్వం భావించారని కూడా అంటున్నారు. మరో వైపు పురంద్రీశ్వరికి వ్యతిరేకంగా కొందరు కేంద్రనాయకత్వంపై వత్తిడి తెచ్చారని, బీజేపీ నేతల్లోనే కొందరు ఆమెకు కేంద్ర మంత్రి పదవి ఇవ్వవద్దని చెప్పడంతో నాయకత్వం వెనక్కు తగ్గిందంటున్నారు. కొందరు సీనియర్ నేతలు ఆమెకు కేంద్ర మంత్రి పదవి ఇచ్చి పార్టీని సుదీర్ఘకాలం నుంచి నమ్ముకున్న వారిని అన్యాయం చేయవద్దని గట్టిగా కోరడంతో పార్టీ హైకమాండ్ కూడా ఆలోచించి చిన్నమ్మకు చేయి ఇచ్చినట్లు రాష్ట్ర బీజేపీలో గుసగుసలు వినపడుతున్నాయి.. పురంద్రీశ్వరికి స్పీకర్ పదవి దక్కుతుందని పెద్దయెత్తున ప్రచారం జరిగింది. మహిళ స్పీకర్ కు అవకాశం కల్పించడంలో భాగంగా పురంద్రీశ్వరిని ఎంపిక చేస్తారనుకున్నారంతా. కానీ చివరకు ఓంబిర్లా స్పీకర్ అయ్యారు.

దీంతో ఇప్పట్లో చిన్నమ్మకు ఏ పదవి కేంద్ర ప్రభుత్వంలో లేనట్లేనని ఆమె సన్నిహితులు ఆవేదన చెందుతున్నారు. తర్వాత మంత్రి వర్గ విస్తరణ జరిగితే అవకాశముంటుందన్న ఆశతో ఉన్నామని వారంటున్నారు. అయితే అక్కడ ఉన్న మోదీ, అమిత్ షా లెక్కలు వేరుగా ఉంటాయి.

అందుకే పురంద్రీశ్వరికి పదవి అనేది ఈ దఫా దొరకడం దుర్లభమనేని అన్న కామెంట్స్ కూడా వినపడుతున్నాయి. అతి గా ప్రచారం జరిగి.. చివరకు పురంద్రీశ్వరికి ఏ పదవి దక్కకపోవడంతో ఆమె అనుచరులు నిరాశకు గురయ్యారు.

# పిన్నెల్లిపై మరో కేసు నమోదు

**మాచర్ల** వైసీపీ నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై మరో కేసు నమోదైంది.

ఆయనను బుధవారం అర్ధరాత్రి మాచర్ల జూనియర్ సివిల్ కోర్టు లోపలికి తీసుకెళ్తుండగా తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు శివను కడుపులో కొట్టిన వీడియో వైరల్ అయింది. ఈ క్రమంలో తనపై పిన్నెల్లి దాడికి పాల్పడ్డారని శివ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై 303 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.

# పార్లమెంట్‌లో నీట్ వివాదంపై రగడ

అవసరముందని అన్నారు. ఈ క్రమంలోనే లోక్‌సభ సోమవారానికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ఈ వివాదం అలజడి సృష్టించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చర్చకు డిమాండ్ చేశారు. రాజ్యసభ కూడా వాయిదా పడుతూ వస్తోంది.నీట్ వ్యవహారంపై చర్చ జరగాల్సిందే. ఇదే విషయాన్ని మేమంతా సమావేశమై నిర్ణయించుకున్నాం. ప్రధాని నరేంద్ర మోదీకి ఇదే నా విజ్ఞప్తి. దయచేసి ఈ వివాదంపై మాట్లాడాలి. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా సభా వేదికగా ఓ ప్రకటన చేయాల్సిన అవసరముంది. ప్రశాంతంగా చర్చ జరగాలి. మేమీ విషయంలో చాలా మర్యాదగానే వ్యవహరించాలని అనుకుంటున్నాం. అంతే గౌరవప్రదంగా ప్రభుత్వం చర్చిస్తే బాగుంటుంది. విద్యార్థులను ఉద్దేశించి పార్లమెంట్ నుంచి ఓ సందేశం ఇవ్వాల్సిన అవసరముందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్‌తో పాటు మరి కొందరు ఎంపీలూ చర్చకు పట్టుబట్టారు. కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ సింగ్ హుడా కూడా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పేపర్ లీక్‌ల కారణంగా దేశంలోని విద్యార్థుల భవిష్యత్ నాశనం అవుతోందని అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి మాత్రం ఈ తప్పుల నుంచి దూరంగా పారిపోతున్నారని మండిపడ్డారు. అందుకే సభలో చర్చ జరిపాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. దీనిపై కచ్చితంగా చర్చ జరగాల్సిన అవసరముందని తేల్చి చెప్పారు. అయితే ఈ వివాదానికి సంబంధించి పూర్తి సమాచారం మా వద్ద ఉంది. ప్రభుత్వం ఈ వ్యవహారంపై చర్చించేందుకు సిద్ధంగా ఉంది. కానీ సభా కార్యకలాపాలకు ఇలా అడ్డుతగలడం సరికాదు. కాంగ్రెస్ పార్టీ ఇలా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇలాంటివి మళ్లీ మళ్లీ జరగకూడదని పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.

# కేబినెట్ విస్తరణకు బ్రేక్

చూసుకుంటారు.కానీ ఈ విషయంలో రేవంత్ రెడ్డి సమన్యాయం చేయలేకపోయారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నేతలకు కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ జిల్లాల నుంచి పలువురు నేతలు ఎమ్మెల్యేలుగా గెలుపొందినప్పటికీ సామాజిక సమీకరణాల భాగంగా పరిగణలోకి తీసుకోలేదని తెలుస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి సీనియర్ నేతలు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్‌స్వామి, మాజీ మంత్రి గడ్డం వినోద్, ప్రేమ్‌సాగర్‌రావు కేబినెట్‌లో చోటు ఆశిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి, బోధన్ నుంచి గెలుపొందిన సుదర్శన్‌రెడ్డి కూడా మంత్రివర్గంలోకి తీసుకుంటారని ఎదురు చూస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సీనియర్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కేబినెట్‌లో అవకాశం లభిస్తుందని ఆశించారు. వీరికి కూడా అమాత్య పదవి దక్కలేదు. హైదరాబాద్‌లో ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందలేదు. దీంతో పార్టీలో చేరిన దానం నాగేందర్ మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నారు. అదే సమయంలో ఖమ్మం జిల్లాకు మూడు, కరీంనగర్, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు రెండేసి పదవులు దక్కాయి.

### మంత్రి పదవుల కోసం తీవ్ర ఒత్తిడి

మంత్రి పదవుల కోసం రేవంత్ రెడ్డితో పాటు హైకమాండ్ పైనా తీవ్ర ఒత్తిడి ఉంది. కనీసం నాలుగైదు స్థానాలను భర్తీ చేసి ఒక్క దాన్ని ఖాళీగా ఉంచాలనుకున్నారు. ఈ మేరకు జాబితా సిద్ధం చేసి కాంగ్రెస్ వద్దకు రేవంత్ రెడ్డి తీసుకెళ్లారని ప్రచారం జరుగుతోంది. కొత్తగా చేర్చుకున్న వారిలో ఒకరిద్దరికి మంత్రి పదవులు ఇచ్చేందుకు రేవంత్ సిద్ధమయ్యారని భావిస్తున్నారు. అయితే హైకమాండ్ దీనికి అంగీకరించలేదని తెలుస్తోంది. అదే సమయంలో మంత్రి పదవుల విషయంలో తమ సిఫారసులు చూడాలని భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వాళ్లు కూడా కొన్ని పేర్లను హైకమాండ్ కు ఇచ్చారు. ఆ పేర్లు రేవంత్ రెడ్డి ఇచ్చిన పేర్లు వేర్వేరు. వాటిలో పేర్లను ఖరారు చేస్తే వర్గ పోరాటం మరింత పెరుగుతుందన్న ఆందోళనతో కాంగ్రెస్ పార్టీ ఏకాభిప్రాయానికి రావాలని ముఖ్యమంత్రితో పాటు ఇతర నేతలకు సహోలిచ్చినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్ని పార్టీలో చేర్చుకోవడమే కాదు వారికి మంత్రి పదవులు కూడా ఇస్తే పార్టీలో తిరుగుబాటు వస్తుందని పార్టీని నమ్ముకున్న వారికి అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ సహజంగానే వినిపిస్తోంది. అదే సమయంలో భర్తీచేయాల్సిన పదవులు ఆరే ఉన్నాయి. కానీ ఆశించేవారు అంత కంటే ఎక్కువ ఉన్నారు. ఎవరికి ఇచ్చి ఎవరికి ఇవ్వకపోయినా మిగిలిన వాళ్లు అసంతృప్తికి గురవుతారు.

### చేరికలతో రాజకీయాన్ని సంక్లిష్టం చేసుకున్న రేవంత్

మామూలుగా అయితే పార్టీని నమ్ముకున్న వారికి పదవులు ఇచ్చి సామాజిక సమీకరణాలు కుదరని వారికి ఎలాగోలా సర్ది చెప్పుకుని రేవంత్ బయటపడేవారు. కానీ బీఆర్ఎస్‌ను బలహీనం చేయాలన్న లక్ష్యంతో ఆపరేషన్ ఆకర్ష్ ను ప్రయోగించి బీఆర్ఎస్ పార్టీ నేతల్ని చేర్చుకుంటూండటంతో కొత్త తలనొప్పులు వస్తున్నాయి. హైదరాబాద్ కు మంత్రి ఉండాలంటే ఇప్పుడు దానం నాగేందర్ తో ప్రమాణం చేయించాలి. ఎంపీగా ఓడిపోతే ఆయనకు పదవి ఇస్తామని హామీ ఇచ్చారన్న ప్రచారం ముందు నుంచీ జరుగుతోంది. ఆయనకు పదవి ఇస్తే ఇతర కాంగ్రెస్ నేతలు ఫైర్ అవుతారు. అలాగే మరికొంత మందినేతల చేరికపైనా పార్టీలో అసంతృప్తి ఉంది. అన్నీ కలిపి రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా మారుతూండంతోనే ఆయన మంత్రివర్గ విస్తరణ విషయాన్ని తాత్కాలికంగా పక్కకు పెట్టేశారని అంటున్నారు. అయితే ఈ పదవుల కోసం ఎప్పుడూ ఒత్తిడి ఉంటూనే ఉంటుంది. రేవంత్ పరిష్కరిం చుకోలేని సమస్యగా దీన్ని పక్కన పెట్టేస్తే అంతకంతకూ పెరుగుతూనే ఉంటుందన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది.

# సీఎం చంద్రబాబుతో తెలంగాణ గవర్నర్ భేటీ

పలికారు. అనంతరం ఆయన చంద్రబాబు నివాసానికి బయలుదేరి వెళ్లారు. కాగా, సుమారు 2 గంటల పాటు భేటీ అనంతరం గవర్నర్ రాధాకృష్ణన్ విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ దర్శనానికి వెళ్లారు. ఆయనకు అధికారులు ఘన స్వాగతం పలకగా పూర్ణకుంభంతో వేద పండితులు స్వాగతం పలికారు.

అమ్మవారి దర్శనానంతరం పండితులు గవర్నర్‌కు వేదాశీర్వచనం అందించారు. అనంతరం ఈవో కేఎస్ రామారావు అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రాన్ని ఆయనకు అందించారు. కాగా, ఏపీ సీఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగానే కలిశానని విభజన సమస్యలపై ఎలాంటి చర్చా జరగలేదని గవర్నర్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబుకు అభివృద్ధిపై పూర్తి అవగాహన ఉందని ప్రత్యేకంగా ఎలాంటి అంశాలు తమ మధ్య చర్చకు రాలేదని చెప్పారు. అమ్మవారిని దర్శించుకుందామనే విజయవాడ వచ్చానని దర్శనం అద్భుతంగా జరిగిందని వెల్లడించారు.

# జూలై 1 నుంచి 9న వరకు నిరసనలు

**హైదరాబాద్ :**తెలంగాణలో సింగరేణి చిచ్చు .. పొలిటికల్‌గా అంతకంతకూ అగ్గిరాజేస్తోంది. సింగరేణిలో బొగ్గగనుల వేలాన్ని వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్.. యాక్షన్ ప్లాన్ రెడీ చేసింది. ఈ క్రమంలోనే.. సింగరేణి పరిధిలోని మాజీ ఎమ్మెల్యేలు, బొగ్గు గని కార్మిక సంఘం నేతలతో సమావేశమైన కేటీఆర్.. మరోసారి ఉద్యమించి సింగరేణిని కాపాడుకుంటామని చెప్పారు. సింగరేణిని ప్రైవేటీకరించేందుకే కేంద్రం తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్రంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కుమ్మక్కు అయి వాళ్లకు బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నారు.

లాభసాటిగా ఉన్న సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని? దీనిని అడ్డుకోవాలంటూ పిలుపునిచ్చారు..కేటీఆర్‌తో భేటీ అనంతరం.. ఉద్యమ కార్యాచరణ ప్రకటించింది బొగ్గుగని కార్మిక సంఘం. జూలై 1 నుంచి 9న వరకు నిరసనలు.. భారీధర్నా చేపట్టాలని నిర్ణయించింది. రెండవ దశలో కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇవ్వాలని, ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చేపట్టాలని నిర్ణయించింది.

పార్లమెంట్ సమావేశాల వేళ డిల్లీ జంతర్ మంతర్ దగ్గర ధర్నా కూడా చేయాలని ప్లాన్ చేస్తోంది.

**బొగ్గుగని కార్మిక సంఘం యాక్షన్ ప్లాన్ ఇదే..** జూలై 1న నల్ల బ్యాడ్జీలతో నిరసన జూలై 3న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మల దహనం జూలై 6న జి.ఎం.ఆఫీసుల మందు ధర్నా జూలై 9న గోదావరిఖనిలో భారీధర్నా రెండవ దశలో కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చేపట్టాలని నిర్ణయం పార్లమెంట్ సమావేశాల వేళ ఢిల్లీ జంతర్‌మంతర్ దగ్గర ఆందోళన

సింగరేణి గురించి బీఆర్ఎస్ మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించడమే అంటోంది బీజేపీ. సింగరేణి లో ఓపెన్ కాస్ట్ లను ప్రైవేట్ వాళ్ళకి కట్టబెట్టిందే కేసీఆర్ అని ఆరోపించారు కమలం నేతలు.మరోవైపు, బీఆర్ఎస్, బీజేపీలు కలిసి పదేళ్లలో.. సింగరేణిని ధ్వంసం చేశాయని ఆరోపిస్తున్నారు హస్తం నేతలు. మరి, సింగరేణిపై ఈ చిచ్చు ముున్ముందు ఎటు దారితీస్తుందో వేచి చూడాల్సిందే.

## కాంగ్రెస్ బీఫాంపై పోటీ చేసిన వారికి

# మాత్రమే కేబినెట్లో అవకాశం

చేయదలచుకోలేదని తెలిపారు. మహిళ ఉచిత బస్సు పథకంతో ఆర్టీసీ గాడిన పడిందని రేవంత్ రెడ్డి చిట్ చాట్ లో చెప్పారు. పీసీసీ చీఫ్ ను హైకమాండ్ నిర్ణయిస్తుందన్నారు. సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని పీసీసీ చీఫ్ ఎంపిక జరుగుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. కూడా పార్టీ పెద్దలతో ఆయన కలసి మంత్రి వర్గ విస్తరణపై చర్చించే అవకాశముంది.

### రుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు

రుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేయనున్నట్లు రేవంత్ రెడ్డి చెప్పారు. పంటల రుణమాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం కాదన్నారు. రేషన్ కార్డు కేవలం కుటుంబాన్ని గుర్తించడం కోసమే అన్నారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత రెండు రోజుల్లో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ఉంటాయన్నారు. తెలంగాణ బడ్జెట్ వాస్తవ అంచనాలకు అనుగుణంగా ఉండాలని అధికారులకు చెప్పినట్లు తెలిపారు.

### కేసీఆర్‌వే ముట్టలేదు, జగన్‌వి కూలగొడతానా?

హైదరాబాద్‌లోని జగన్ ఇంటిముందు కూల్చివేతల గురించి తనకు ఎవరూ చెప్పలేదన్నారు. దీనిపై ఆరా తీస్తే ఓ నాయకుడు చెబితే అధికారులు అలా చేశారని తెలిసిందని అందుకే వారిని సరెండర్ చేశామన్నారు. కానీ, చంద్రబాబు చెబితే తాను అలా చేశానని బయట ప్రచారం జరిగిందని అది అవాస్తవమన్నారు. జగన్ చచ్చిన పాము అని అలాంటి వ్యక్తి ఇంటి ముందు ఉన్న గదులు కూలగొట్టాలని చెప్పాల్సిన అవసరం చంద్రబాబుకు ఏముంటుందని ప్రశ్నించారు. అసలు తన ప్రధాన ప్రత్యర్థి కేసీఆర్ ఫామ్ హౌస్ ముందే ఏవేవో కట్టుకున్నారని వాటినే తీయలేదని ఇక జగన్‌వి తాను ఎందుకు ముట్టుకుంటానన్నారు.

### హైదరాబాద్‌కు అమరావతి పోటీ కాదు

మన సొంత పగలు తీర్చుకోవడానికి ప్రజలు మనకు అధికారాన్ని ఇవ్వలేదనే విషయాన్ని జగన్‌ను చూసి నేర్చుకోవాలని రేవంత్ వ్యాఖ్యానించారు. ఏపీ ప్రజలు జగన్‌కు 151 సీట్లు ఇస్తే పగ తీర్చుకోవడానికి ప్రయత్నించారని అందుకే ప్రజలు తాజా ఎన్నికల్లో 11 సీట్లకు సరిపెట్టారన్నారు. హైదరాబాద్‌కు అమరావతి పోటీయే కాదన్నారు. హైదరాబాద్‌ను వదిలి అమరావతిలో పెట్టుబడులు పెడతారని తాను భావించడం లేదన్నారు. అమరావతిలో లాభం ఉంటే మనం తాడుతో కట్టేసినా ఆగిపోరన్నారు.

### టీడీపీ పోటీ చేసి ఉంటే కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉండేదో

కేసీఆర్ తెలంగాణలో టీడీపీని లేకుండా చేయాలని భావించారని కానీ ఆయనే తుడిచిపెట్టుకుపోయారని మండిపడ్డారు. సమాజంలో కొన్నింటిని బతకనిస్తే అవి సమాజానికో మనుషులకో పనికి వస్తాయన్నారు. టీడీపీకి పోటీ చేసే పరిస్థితిని కల్పించి ఉంటే వాళ్లు 10 శాతం ఓట్లు దక్కించుకునే వారని జోస్యం చెప్పారు. అప్పుడు కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉండేదో తెలియదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

### కేసులన్నీ ఒకేసారి తెరిస్తే పని చేయలేను

గత ప్రభుత్వంపై కేసులన్నీ ఒకేసారి తెరిస్తే తాను ఏ పనీ చేయలేకుండా అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అన్ని పనులూ ఆగిపోతాయన్నారు. కేసులతో రాజకీయ ప్రయోజనాల మాట పక్కన పెడితే వ్యవస్థ కుప్పకూలుతుందన్నారు. తాను ఏ విచారణకు ఆదేశించినా అందులో ప్రభుత్వ సంస్థలు, కేసీఆర్ మాత్రమే ఉండరని ప్రైవేటు ఇన్‌ఫ్రా కంపెనీలు, ఇతర సంస్థలు ఉంటాయన్నారు. ఒక్కసారి కేసు నమోదైతే బ్యాంకులు ఆ కంపెనీలకు ఒక్క రూపాయి అప్పు ఇవ్వవని తెలిపారు. ఓడీలను వెనక్కు తీసుకుంటాయన్నారు.

### మా ప్రత్యర్థి ఎవరనేది పనితీరుపై ఆధారపడి ఉంటుంది

ఎమ్మెల్యేలను చేర్చుకోవడం మంచిదా? చెడ్డదా? అనేది ఇప్పుడు విషయం కాదని ప్రభుత్వాన్ని నిలుపుకోవాలన్నారు. ప్రభుత్వమే పోతే వాటి గురించి మాట్లాడుకోవడంలో అర్థం ఉండదన్నారు. బీఆర్ఎస్ నేతలు తమ ఓట్లు తామే వేసుకుంటే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 12 సీట్లు గెలిచి ఉండేదన్నారు. ముున్ముందు తమ ప్రత్యర్థిగా ఎవరు ఉంటారనేది బీజేపీ, కేసీఆర్ పనితీరుపై ఆధారపడి ఉంటుందన్నారు. కేసీఆర్ విధానాన్ని బట్టి రాష్ట్ర రాజకీయాలు ఉంటాయన్నారు.

### అందుకే బీజేపీ అక్కడ గెలిచింది

హరీశ్ రావు ట్రాప్‌లో కేసీఆర్ పడ్డారని భవిష్యత్తులో బీఆర్ఎస్ బతకడం కష్టమని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ రాజకీయంగా నిలదొక్కుకోవడం కష్టమే అన్నారు. కేసీఆర్ లేకుంటే తన సొంత లైన్‌ను తీసుకోవచ్చునని హరీశ్ రావు చూస్తున్నారని ఆరోపించారు. ఏపీలో 2019లో టీడీపీకి 23 సీట్లు వచ్చినా చంద్రబాబు కోర్ రాజకీయాలను వదలకుండా పోరాడారని అందుకే మళ్లీ గెలిచారన్నారు. తెలంగాణలో కేసీఆర్ పరిస్థితి మాత్రం అలా లేదన్నారు. ఏపీలో టీడీపీ, జనసేన పొత్తు కారణంగా హైదరాబాద్ చుట్టుపక్కల సెటిలర్ల ఓట్లు బీజేపీకి పడి మల్కాజ్‌గిరి, చేవెళ్లలో ఆ పార్టీకి ప్రయోజనం చేకూరిందన్నారు.

### నా తర్వాత బండి సంజయ్..

అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను దించాలా? రేవంత్ రెడ్డిని గెలిపించాలా? అనే అంశంపైనే జరిగాయన్నారు. పదేళ్లు కేసీఆర్‌కు వ్యతిరేకంగా కొట్లాడానన్నారు. అందుకే ప్రజలు తనను ప్రత్యామ్నాయంగా ఎంచుకున్నారని పేర్కొన్నారు. పాలనలో తన మార్క్ ముద్ర వేస్తానన్నారు. బీజేపీ నుంచి బండి సంజయ్ ఉండి ఉంటే (బీజేపీ అధ్యక్షుడిగా) తన తర్వాత అవకాశం వచ్చేదేమో అన్నారు.

# ఏపీలో ఐపీఎస్‌ల బదిలీలు

నియమించింది. విశాఖ సీపీగా ఉన్న రవిశంకర్ అయ్యన్నార్‌ను సీఐడీ అదనపు డీజీగా, అలాగే.. శాంతిభద్రతల అదనపు డీజీ శంకబ్రత బాగ్చిని విశాఖ సీపీ గా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. సీఎంగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే చంద్రబాబు పాలనాపరమైన ప్రక్షాళన మీద ఫోకస్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పలు శాఖలకు సంబంధించిన అధికారులతో వరుస సమీక్షలు చేస్తున్నారు. ఇప్పటికే దఫదఫాలుగా పలువురు ఐఏఎస్, ఐపీఎస్ ఉన్నతాధికారులను బదిలీ చేస్తూ వస్తున్నారు. తాజాగా సీనియర్ ఐపీఎస్ లను ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# రివర్స్ టెండర్ల డ్రామానే పోలవరానికి శాపం

అయిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పోలవరం ధ్వంసం జాతికి జరిగిన విద్రోహమని పేర్కొన్నారు. విభజన వల్ల జరిగిన నష్టం కంటే జగన్ చేసిన నష్టం ఎక్కువని వెల్లడించారు. ప్రాజెక్టులపై కనీస అవగాహన లేకుండా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అహంభావంతో పోలవరం ప్రాజెక్టు పనులను నిలిపివేసి రివర్స్ టెండర్స్‌కు వెళ్లారని విమర్శించారు. జగన్ వల్ల డయాఫ్రంవాల్ దెబ్బతిందని ఆరోపించారు. టీడీపీ హయాంలో పోలవరంపై రూ. 11,762 కోట్లు చేస్తే, వైసీపీ ప్రభుత్వం కేవలం 4,167 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని విమర్శించారు. టీడీపీ హయాంలో పోలవరం ప్రాజెక్టు మొత్తంగా 71.20 శాతం, హెడ్ వర్క్స్ 64.08 శాతం, కుడి కాలువ 91.49 శాతం, ఎడమ కాలువ 71.60 శాతం పూర్తయ్యాయి. ముంపు ప్రాంతానికి చెంది ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్వాసితులు 1,05,601 గాను 3,922 కుటుంబాలకు పునరావాసం కల్పించారు.జగన్ పాలన ఐదేళ్లలో ప్రాజెక్టు మొత్తం వర్క్స్ 73.82 శాతంగా ఉంది. టీడీపీ హయాంలో 71.20 శాతం పోగా, జగన్ హయాంలో కేవలం 2.62 శాతం మాత్రమే పురోగతి జరిగింది. ప్రాజెక్టు హెడ్ వర్క్స్ జగన్ హయాంలో 69.79 శాతంగా పేర్కొన్నారు. ఇందులో టీడీపీ హయాంలోని 64.08 శాతం తీసి వేస్తే జగన్ పాలనలో కేవలం 5.71 శాతం మాత్రమే పనులు జరిగాయి.

కుడి, ఎడమ కాలువల పురోగతి, వాటి కనెక్టవిటీ కూడా అంతంత మాత్రమే. ఇక భూసేకరణ నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసం కూడా ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఉంది. ఐదేళ్లలో వైసీపీ హయాంలో పోలవరం ప్రాజెక్టు విషయంలో తప్పుడు నిర్ణయాలు – రివర్స్ టెండర్ల డ్రామాలు ఆడారని చంద్రబాబు మండిపడ్డారు. నాడు 2019లో వైసీపీ ప్రభుత్వంలో జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు సాయంత్రమే పోలవరం పనులు నిలిపివేస్తూ ఆదేశాలు ఇచ్చారన్నారు. సైట్‌లో నిర్మాణ సంస్థ ఖాళీ చేయాల్సిందిగా జులై 29, 2019న నోటీసులు జారీ చేశారని, 2019 జులై 24న ఇచ్చిన పీటర్ కమిటీ రిపోర్టు ఆధారంగా రివర్స్ టెండర్ల డ్రామా ఆడారని చంద్రబాబు విమర్శించారు.పోలవరంలో అవినీతే జరగలేదని కేంద్రం తేల్చిందని, డిసెంబర్ 02, 2019న స్వయంగా పార్లమెంట్‌లో స్పష్టంగా పేర్కొందన్నారు.

రివర్స్ టెండర్ల ద్వారా రూ.738 కోట్లు ఆదా అని ముందు గొప్పలు చెప్పారని, కానీ చివరకు డయాఫ్రం వాల్‌ను దెబ్బతీసి వేల కోట్ల నష్టం చేశారని చంద్రబాబ అసంతృప్తి వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టులపై రెండో శ్వేత పత్రం విడుదల చేస్తామని, మొత్తం ఏడు శ్వేతపత్రాలను విడుదల చేస్తామని అన్నారు. వెబ్‌సైట్ల ద్వారా పత్రాలన్నీ అందుబాటులో ఉంచుతామని అన్నారు. వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారానికి చెక్ పెట్టేందుకే శ్వేతపత్రాల విడుదలని స్పష్టం చేశారు. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టకముందే రాష్టంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించి రాష్ట్రానికి అవసరమైన నిధులపై కేంద్రానికి నివేదిక ఇస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తోడ్పాడుతో సవాళు అధిగమిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# బీజేపీ ఓడిన చోట అధిష్ఠానం ఆరా

ఎవరో చెప్పలేరు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ స్థానం నుండి బీజేపీ అభ్యర్థిగా ఆరూరి రమేష్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. బీజేపీ ప్రభంజనం, మోదీ హవా, రామమందిర నిర్మాణం, అభ్యర్థుల వ్యక్తిగత ఇమేజ్ తో రాష్ట్రంలో ఎనమిది మంది ఎంపీలుగా గెలిశారు. కానీ బీజేపీ పార్టీ అధిష్టానం దృష్టి పెట్టిన వరంగల్ పార్లమెంట్ లో బిజేపి అభ్యర్థి ఆరూరి రమేష్ గెలవలేక పోయారు. బీజేపీ పార్టీ ప్రారంభంలో 1984 లో జరిగిన ఎన్నికల్లో మొదటి సారి పోటీ చేసిన బీజేపీ రెండు పార్లమెంట్ స్థానాలను గెలుచుకుంది. అందులో ఒకటి వరంగల్ స్థానం. రెండవది గుజరాత్ రాష్ట్రంలో. అయితే వరంగల్ స్థానం ఆ తరువాత మళ్ళీ ఎప్పుడు గెలవలేదు. బిజేపి ప్రభంజనం కొనసాగుతున్న నేపథ్యంలో ఈసారి గెలవాలని పట్టుదలతో బలమైన అభ్యర్థిని నిలబెట్టింది. బీఅర్ఎస్ నుండి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బలమైన నేత ఆరూరి రమేష్ ను పార్టీలోకి తీసుకొని బరిలో దింపింది. బలమైన అభ్యర్థి, బీజేపీ ప్రభంజనం కొనసాగిన వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని గెలుచుకోలేక పోవడంతో అధిష్టానం, క్యాడర్ అంతర్మధనంలో పడ్డారు. అయితే ఓటమిపై ఢిల్లీ పెద్దలు ఆరాతీసినట్లు సమాచారం.వరంగల్ పార్లమెంట్ స్థానం ప్రస్తుతం 2009 పునర్ విభజనలో భాగంగా ఎస్సీ రిజర్వుడు స్థానం అయ్యింది. నాలుగు సార్లు ఎన్నికలు జరగగా రెండు సార్లు కాంగ్రెస్, రెండు సార్లు బిఆరెస్ గెలిచింది. అయితే గత మూడు ఎన్నికల్లో బీజేపీ కనీసం డిపాజిట్ కూడా పొందలేక పోయింది. నిలకడలేని నేతలతోపాటు, స్థానికేతరులను అభ్యర్థులుగా బరిలోకి దింపి బలహీన పడింది. అయితే తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ వేగంగా పుంజుకొని గత అసెంబ్లీ ఎన్నికల్లో 20శాతం ఓటు బ్యాంకుతో 8 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాగైనా ఎక్కువ స్థానాలు గెలవాలని గట్టి ప్రయత్నాలు చేసింది. అందులో భాగంగా వరంగల్ స్థానాన్ని సెంటిమెంట్ సీట్ గా భావించింది. అందుకే ఇక్కడ ఎలాగైనా గెలవాలని భావించి. బలమైన దళితనాయకుడిని బరిలోకి దింపి గెలిచి తీరాలని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను బీజేపీ పార్టీలోకి ఆహ్వానించి పార్లమెంట్ టికెట్ ఇచ్చింది.

### ఫలితం మాత్రం నిరాశే

బీజేపీ ప్రభంజనం, మోడీ హవా, అయోధ్య రామమందిర నిర్మాణం, వరంగల్ జిల్లాలో బలమైన నేతగా ఉన్న ఆరూరి రమేష్ ను బరిలోకి దింపింది. కానీ అనుకున్న స్థాయిలో మాత్రం ఫలితం రాలేదు. పార్టీ, క్యాడర్ పూర్తి స్థాయిలో లేకపోవడం, ఉన్న చోట గ్రూప్ తగదాలు ఉండటం వలన గెలుపును ఆదుకోలేక పోయామని స్వంత పార్టీ నేతలు చర్చ జరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేయాలనుకున్న ప్రచారానికి వెళ్ళలేని పరిస్థితి. మరికొన్ని చోట్ల పార్టీ వీక్ గా ఉండటం, గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ తో పోల్చుకుంటే బీజేపీ బలహీనంగా ఉండటం, అనుకున్న స్థాయిలో క్యాడర్ సమన్వయంతో పని చేయక పోవడం వల్లే ఓటమి చెందినట్లు నిర్ణయానికి వచ్చారట. వీటికి తోడు మోడీ చరిష్మాతోనే గేలుస్తామనే అభ్యర్థి అతివిశ్వాసం, పార్టీ క్యాడర్ ను సమన్వయ పరచకపోవడం, పోల్ మేనేజ్మెంట్ చేకపోవడం ఓటమికి కారణమని తేల్చారట. బలమైన నేతగా పక్కాపార్టీ నుండి తీసుకువచ్చిన అరూరి రమేష్ ఇమేజ్ పనిచేయలేదట. వచ్చిన అవకాశాన్ని వదులుకున్నమని బీజేపీ మదనపడిందట. ఓటమికి గల కారణాలను జిల్లా నేతలు అధిష్టానానికి వివరించినట్లు సమాచారం. జిల్లా నేతలు. కేంద్రంలో అధికారంలో ఉన్నాము కాబట్టి మొత్తానికి ఓటమి నుండి గుణపాఠం నేర్చుకొని ముందుకు సాగితే వచ్చి రోజులు మనయే అని బీజేపీ శ్రేణులు ధీమాగా ఉన్నారట.

# కారు దిగిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేరారు. తాజాగా కాంగ్రెస్‌లోకి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య వెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రేవంత్ రెడ్డి కూడా కండువా కప్పి కాలె యాదయ్యను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలో మరికొన్ని చేరికలు ఉంటాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. కాలె యాదయ్య కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయ జీవితం ప్రారంభించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ పని చేసి 2009లో తొలిసారి చేవెళ్ల నుంచి పోటీచేసి ఓటమి చెందారు. 2014 ఎన్నికల ముందు బీఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్యేగా మొదటిసారి గెలిచారు. మళ్లీ 2018, 2023 ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ తరపున పోటీ చేసి వరుసగా గెలుపొదారు. అలా కాలె యాదయ్య 2023 ఎన్నికల్లో గెలిచాక ఇప్పుడు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు.

# గిదో లెక్కన నాకు

ఏ హోదాలో ఉన్నా ప్రజల కోసం పని చేయాల్సిందేనని గులాబీ బాస్ దిశా నిర్దేశం చేశారు. కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల నాయకులతో సమావేశం కంటే ముందు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలతో కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ బలోపేతంపై లోతుగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డితో పాటు ఆయా నియోజకవర్గాల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ గ్లాస్ పరిశ్రమలో భారీ పేలుడు

దగ్గర ఉన్న పరిశ్రమలో ఈ పేలుడు చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆరుగురు కార్మికులు మృతిచెందారు. బాయిలర్ ఫర్నస్ పేలినట్లు కార్మికులు చెబుతున్నారు. ఈ ఘటనలో మరో 15 మందికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. తీవ్రగాయాలు కావడంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. బాయిలర్ పేలుడు ధాటికి కార్మికుల మృతదేహాలు చెల్లాచెదురయ్యాయి.

ఈ ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక, పోలీసులు సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయచర్యలు చేపట్టారు. మరికొంత మంది తీవ్రగాయాల పాలయ్యారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. బాయిలర్ పేలడంతో ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ దుర్ఘటనలో ఒడిశా, బిహార్, ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన వారు చనిపోయినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంపై ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

### ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన..

ఈ ప్రమాద ఘటనపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రమాద స్థలికి చేరుకున్న కలెక్టర్‌తో మాట్లాడి పలు సూచనలు చేశారు. రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖ, కార్మిక, పరిశ్రమలు, వైద్య బృందాలు ఘటనా స్థలిలోనే ఉండి సమన్వయంతో సహాయక చర్యలు ముమ్మరం చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. విచారణ స్వీకరించవద్దని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం ఎదుట వాదించారు. పిటిషన్‌ను విచారణకు అనుమతించడంపైనే వాదనలు వినిపించాలని మెరిట్స్‌లోకి వెళ్లవద్దని ఏజీకి ధర్మాసనం సూచించింది. ఏజీ వాదనలపై కేసీఆర్ న్యాయవాది ఆదిత్యా సోంధీ అభ్యంతర వ్యక్తం చేశారు. జ్యుడిషియల్ విచారణగా నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. దానిపై నివేదిక ఇవ్వాలే గానీ, మీడియాకు వివరాలు వెల్లడించకూడదు. విద్యుత్ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని ముందే చెప్పి కారకులెవరో తేల్చమన్నారని ఇది ఉద్దేశపూర్వకమని వాదించారు.

### మార్చి 14న కమిషన్‌ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం

విద్యుత్తు కొనుగోళ్లు, థర్మల్ ప్లాంట్ల నిర్మాణంపై జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నేతృత్వంలో విచారణ సంఘంను ప్రభుత్వం నియమించింది. ఈ ఏడాది మార్చి 14న జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నేతృత్వంలో విచారణ సంఘాన్ని నియమించింది. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్–తెలంగాణ మధ్య విద్యుత్తు కొనుగోలు ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని ప్రభుత్వం చెబుతోంది.

### ప్రతివాదిగా జస్టిస్ నరసింహారెడ్డిని చేర్చడంపై అభ్యంతరాలు

జస్టిస్ నరసింహారెడ్డిని ప్రతివాదిగా చేర్చడంపై హైకోర్టు రిజిస్ట్రీ అభ్యంతరం తెలిపారు. నంబర్ కేటాయించేందుకు నిరాకరించారు. కేసీఆర్ పిటిషన్ గురువారం హైకోర్టు ధర్మాసనం ముందు కు వచ్చింది. దాదాపు 45 నిమిషాలపాటు వాదప్రతివాదనలు జరిగాయి.

హైకోర్టు రిజిస్ట్రీ లేవనెత్తిన అభ్యంతరాలను తోసిపుచ్చింది. పిటిషన్‌కు నంబర్‌ను కేటాయించాలని ఆదేశించింది. జస్టిస్ నరసింహారెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ పిటిషనర్ అభియోగాలు మోపినందున విచారణ చేపడతామ్నారు. ఆ మేరకు శుక్రవారం విచారణ చేపట్టారు.

### జస్టిస్ నరసింహారెడ్డి కమిటీపై కేసీఆర్ తీవ్ర వ్యతిరేకత

విద్యుత్ కమిషన్ ఏర్పాటును కేసీఆర్ వ్యతిరేకంచారు. కమిషన్ ఏర్పాటు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని అంటున్నారు. నిబంధనల మేరకే విద్యుత్ కొనుగోలు జరిగిందని కేసీఆర్ అన్నారు. జస్టిస్ నర్సింహారెడ్డి ప్రెస్ మీట్లు పెట్టి మరీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.



# అండమాన్‌లో సూర్య, పూజాహెగ్డేలపై చిత్రీకరణ

కథానాయకుడు సూర్య ప్రస్తుతం తన 44వ చిత్రంతో సెట్స్‌పై బిజీగా ఉన్నారు. కార్తీక్ సుబ్బరాజ్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాని 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్, స్టోన్‌బెంచ్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. పూజా హెగ్డే కథానాయిక. ఈ చిత్ర తొలి షెడ్యూల్ కొన్నాళ్ల క్రితమే అండమాన్‌లో ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఇప్పుడిది ముగింపు దశకు చేరుకుంది. ఈ షెడ్యూల్‌లో భాగంగా ఇప్పటికే సూర్య, పూజలపై రెండు పాటలు చిత్రీకరించినట్లు సమాచారం. అలాగే సూర్యపై ఓ యాక్షన్ సీక్వెన్స్ తెరకెక్కించినట్లు తెలిసింది. ప్రస్తుతం ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారని.. జులై తొలి వారాంతానికి ఈ షెడ్యూల్ పూర్తవుతుందని తెలుస్తోంది. ఇక రెండవ షెడ్యూల్‌ను జులైలోనే ఊటీలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు వార్తలొస్తున్నాయి. ప్రేమ, యాక్షన్, వినోదాల మేళవింపుతో ఉన్న ఓ ఆసక్తికర కథతో ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాకి సంతోష్ నారాయణన్ సంగీతమందిస్తున్నారు.

# అమెరికాలో కల్కి ఫోబియా
## వసూళ్లలో భారీ రికార్డు





ప్రభాస్ 'కల్కి' సినిమా సంచలనం సృష్టిస్తోంది. పురాణాలకు సైన్స్‌ను ముడిపెట్టి నాగ్ అశ్విన్ తెరకెక్కించిన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. ప్రభాస్‌తో పాటు అగ్రనటీనటుల నటనకు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. రిలీజ్‌కు ముందే ఎన్నో రికార్డులు సొంతం చేసుకున్న 'కల్కి'.. విడుదల తర్వాత కూడా హవా కొనసాగిస్తోంది. నార్త్ అమెరికాలో ఆల్ టైమ్ రికార్డును నమోదు చేసింది. నాగ్ అశ్విన్ ఈ చిత్రాన్ని హాలీవుడ్ రేంజ్‌లో రూపొందించారు. దీంతో అక్కడి ప్రేక్షకులనూ ఈ సినిమా మెప్పిస్తోంది. నార్త్ అమెరికాలో ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే పలు సినిమాల రికార్డులను బ్రేక్ చేసిన 'కల్కి'.. రిలీజ్ తర్వాత అన్నిటిని దాటి టాప్‌లో నిలిచింది. ప్రీమియర్స్ కలెక్షన్స్‌లోనే 3.8 మిలియన్ డాలర్లతో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా రికార్డును సొంతం చేసుకుంది. ప్రీమియర్స్‌లోనే 'ఆర్ఆర్ఆర్' కలెక్షన్స్ క్రాస్ చేయడం విశేషం. ఈ సినిమా తర్వాత స్థానాల్లో 'ఆర్ఆర్ఆర్' (3.46మిలియన్లు), 'సలార్' (2.6ఓ), 'బాహుబలి2' నిలిచాయి. ప్రీమియర్స్, మొదటిరోజు కలెక్షన్స్ కలిపి అమెరికాలో 'కల్కి' 5 మిలియన్ డాలర్లు వసూలుచేసింది. అమెరికాలో ఎక్కువ కలెక్షన్లు సాధించిన తెలుగు సినిమాల్లో 'కల్కి' ఒక్క రోజులోనే 5వ స్థానాన్ని సొంతం చేసుకుంది. అలాగే అత్యంత వేగంగా 5 మిలియన్లు వసూలు చేసిన సినిమాగా రికార్డు నెలకొల్పింది.

# భారతీయ సినీ పతాకను రెపరెపలాడించిన కల్కి

**- నటుడు చిరంజీవి ప్రశంసల వర్షం**
**- నన్ను మరో ప్రపంచంలోకి తీసుకెళ్లిందన్న రాజమౌళి**






ప్రభాస్ హీరోగా నటించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రంపై సినీ సెలబ్రిటీలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. నాగ అశ్విన్ దర్శకత్వంలో సి. అశ్వినీదత్ నిర్మించిన ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చి సూపర్‌హిట్ టాక్ తెచ్చుకొంది. తాజాగా మెగాస్టార్, చిరంజీవి , రాజమౌళి ఈ చిత్ర బృందాన్ని సోషల్ మీడియాలో అభినందించారు. ఈ మేరకు చిరు ట్వీట్ చేశారు. 'కల్కి గురించి అన్ని చోట్ల చక్కని స్పందన వినిపిస్తోంది. నాగ్ అశ్విను మైథాలజీ, సైంటిఫిక్ జానర్ కథను ప్రభాస్, అమితాబ్, కమల్‌హాసన్, దీపికా వంటి భారీ క్యాస్టింగ్‌తో అద్భుతంగా తెరకెక్కించారు. నా అభిమాన నిర్మాతలు అశ్వినీదత్, ప్రియాంక, స్వప్నాలకు అభినందనలు. ప్యాషన్, కరేజ్‌తో టీమంతా సాధించిన సక్సెస్ ఇది. మన సినిమాలు భారతీయ జెండాను మరింత ఎత్తున రెపరెపలాడేలా చేస్తున్నాయని అన్నారు. ÷ూజమౌళి సినిమా గురించి ట్వీట్‌లో రివ్యూ ఇచ్చారు. 'కల్కి' మూవీలో కొత్త ప్రపంచం నిర్మాణాన్ని ఇష్టపడ్డా. అద్భుతమైన సెట్టింగ్‌లతో ఇది నన్ను మరో ప్రపంచంలోకి తీసుకెళ్లింది. డార్లింగ్ తన టైమింగ్, టాలెంట్‌తో చంపేశాడు. అమితాబ్ జీ, కమల్ సర్, దీపిక నుంచి ఫుల్ సపోర్ట్ దొరికింది. అయితే సినిమా చివరి 30 నిమిషాలు నన్ను ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లింది. తమ ఎ÷-లాన్‌ను అమలు చేయడంలో వందశాతం ప్రయత్నం సక్సెస్ సాధించారు. నాగి, అలాగే మొత్తం వైజయంతి టీమ్‌కు అభినందనలు' అంటూ పోస్ట్ చేశారు. ÷-రభాస్ పెద్దమ్మ శ్యామలా దేవి ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. 1000 రెబల్ స్టార్‌లను కలిపితే అది ప్రభాసః అంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఐమాక్స్‌లో సినిమాను వీక్షించిన ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ సినిమాని ఆదరించిన పవన్ కల్యాణ్ ఫ్యాన్స్, ఇతర హీరోల ఫ్యాన్స, మా కుటుంబ అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ చిత్రంలో్గ ÷ట్లు మరో స్థాయిలో ఉన్నాయి. వాటి గురించి చెప్పేందుకు మాటల్లేవ్' అంటూ ఆనందం వ్యక్తం చేశారు.

# సైలెంట్‌గా ఓటిటిలోకి వచ్చేసిన సత్యభామ

సుమన్ చిక్కాల దర్శకత్వంలో కాజల్ అగర్వాల్ పోలీసు ఆఫీసర్‌గా నటించిన చిత్రం 'సత్యభామ' క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందిన ఈ చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి మెప్పించింది. ఇప్పుడీ సినిమా సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా అలరిస్తోంది. నవీన్‌చంద్ర కీలకపాత్రలో కనిపించిన ఈ చిత్రంలో ప్రకాశ్ రాజ్, నాగినీడు, హర్షవర్ధన్, రవి వర్మ, తదితరులు నటించారు.కె.సత్యభామ షీ టీమ్‌లో ఏసీపీ స్థాయిలో పనిచేస్తుంటారు. చూడటానికి శాంతంగా కనిపించినా, నేరస్థుల నుంచి నిజాలు రాబట్టడంలో దిట్ట. తనకు అప్పజెప్పిన కేసుల్ని అంత సులభంగా వదిలిపెట్టదని పేరు. రచయిత అమరేందర్ (నవీన్‌చంద్ర)ని ఇష్టపడి పెళ్లి చేసుకున్న ఆమె వ్యక్తిగత జీవితానికంటే, వృత్తికే ఎక్కువ సమయం కేటాయిస్తుంటుంది. షీ టీమ్‌లో పనిచేస్తున్నప్పుడే హసీనా అనే ఓ బాధితురాలు గృహహింసని అనుభవిస్తూ సాయం కోసం సత్యభామ దగ్గరికి వస్తుంది. ఆ తర్వాత హసీనా తన భర్త చేతిలో దారుణ హత్యకి గురవుతుంది. హసీనాతోపాటు, ఎంతోమంది జీవితాలతో ఆడుకున్న ఆ నేరస్థుడిని పట్టుకునే క్రమంలో సత్యభామకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? ఆ కేసుని ఆమె వ్యక్తిగతంగా తీసుకోవడానికి కారణమేమిటి? తదితర విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# సేనాపతి వయసుపై సందేహాలు
## అది ముఖ్యం కాదన్న దర్శకుడు శంకర్



కమల్ హాసన్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఫిల్మ్ 'భారతీయుడు2' 1996లో వచ్చిన 'భారతీయుడు' చిత్రానికి సీక్వెల్‌గా రాబోతోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జులై 12న తమిళ, తెలుగు భాషలతో పాటు, ఇతర భారతీయ భాషల్లోనూ విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచింది. అయితే, వృద్ధుడైన సేనాపతి పాత్రలో కమల్‌హాసన్్గ ÷ట్స్ చేయడంపై సామాజిక మాధ్యమాల వేదికగా చర్చ నడుస్తోంది. ఎందుకంటే 'భారతీయుడు' చిత్రం జరిగే సమయానికి సేనాపతి పాత్రకు వయసు 75ఏళ్లుగా చూపించారు. ఆ లెక్క ప్రకారం 2024కు వచ్చే సరికి ఆ పాత్ర వయసు 103 సంవత్సరాలు. అంత వయసున్న వృద్ధుడు మార్షల్ ఆర్ట్స్ ఫైట్స్ చేయడం సాధ్యమేనా?అన్న ప్రశ్న దర్శకుడు శంకర్‌కు ఎదురైంది. దీనికి వివరణ ఇస్తూ సేనాపతి సాధారణ వ్యక్తిగా చూడొద్దని, సూపర్‌హీరోగా చూడాలంటూ సమాధానం ఇచ్చారు. 'సేనాపతి వృద్ధుడే కావచ్చు కానీ, సూపర్‌మ్యాన్. ఈ ప్రశ్న నన్ను చాలా మంది అడిగారు. నేను ఫస్ట్ పార్ట్ చేసినప్పుడు సీక్వెల్ గురించి ఆలోచనే లేదు. కేవలం ఆ ఒక్క చిత్రమే అనుకున్నా. అందుకు తగినట్లుగానే దాన్ని రాసుకున్నా. సేనాపతిని స్వాతంత్య సమరయోధుడిగా చూపించాలనుకున్నా. అందుకే అతడి పుట్టిన సంవత్సరాన్ని అందులో చూపించాం. సేనాపతి గురించి పోలీసులు విచారణ చేసే క్రమంలో అతడు పుట్టిన సంవత్సరం ఏంటో తెలుస్తుంది. ఆ విషయం నాకు గుర్తు లేదు. ప్రస్తుతం సేనాపతి చైనాలో మార్షల్ ఆర్ట్స్్గ ÷టైర్‌గా కనిపిస్తాడు. అత్యధిక వయసు కలిగిన మార్షల్ ఆర్ట్స్్గ ÷టైర్స్ అక్కడ ఉన్నారు. లు జిజియన్ అన్్గ ÷టైర్ వయసు 108 సంవత్సరాలు. ఇప్పటికీ ఆయన యాక్టివ్‌గా ఉన్నారు. గాల్లో ఎగురుతూ కిక్ కూడా కొట్టగలరు. అది వారికున్న క్రమశిక్షణ, సాధన వల్ల సాధ్యమైంది. సేనాపతి కూడా అలాంటి వాడే. మర్మకళలో అతడు మాస్టర్. అందుకే నేను అతడిని సూపర్‌హీరోగా చూస్తా' అని శంకర్ చెప్పుకొచ్చారు.'భారతీయుడు' కోసం వేసుకున్నట్లే ప్రోస్థటిక్ మేకప్ వేసుకోవడం విసుగ్గా అనిపించడం లేదా? అని కమల్‌ను ప్రశ్నించగా, 'సినిమా కథ ఆసక్తిగా లేకపోయినా, దర్శకుడు డిమాండ్ చేయకపోయినా అది సాధ్యమయ్యేది కాదు. ఇక ప్రోస్థటిక్ మేకప్‌లు వేసుకోవద్దని చాలా సార్లు అనుకునేవాడిని. కానీ, మంచి చిత్రాలు, కథలు రావటం వల్ల మళ్లీ నేను ఆ దిశగా పయనించాల్సి వస్తోంది' అని కమల్ అన్నారు. 'భారతీయుడు2'లో సిద్దార్థ్, రకుల్‌ప్రీత్ సింగ్, ఎస్‌జే సూర్య, బాబీ సింహా, దివంగత నటుడు వివేక్, ప్రియా భవానీ శంకర్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# మల్లాపూర్‌లో అక్రమ నిర్మాణాల జోరు

## -అక్రమ నిర్మాణాలకు ఆ ప్రజా ప్రతినిధి అండదండలు పుష్కలం

- రెండు రెసిడెన్షియల్ అనుమతులు, ఒక్కటే కమర్షియల్ భవన నిర్మాణం
- స్టిల్ట్ లో హోటల్ వ్యాపారం రోడ్డు మీద పార్కింగ్
- ట్రేడ్ లైసెన్స్ జారీలో భారీగా అవకతవకలు
- నియమ నిబంధనలు గాలికి వదిలేసిన జిహెచ్ఎంసి అధికారులు








ప్రజాప్రశ్న

ప్రజా ప్రతినిధుల కనుసైగల్లో

అక్రమ నిర్మాణాలు

**నాచారం (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు హద్దు అదుపు లేకుండా పోతోంది. ఏసిపి గిరిరాజ్ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పూర్తిస్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ జిహెచ్ఎంసి నియమనిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వానికి ఆదాయం రాకుండా అడ్డుపడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలో మణిక్ చంద్ చౌరస్తా వద్ద రెండు భవనాలకు రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని ఒక్కటే కమర్షియల్ నిర్మాణం చేశారని అది కూడా ఇంటి అనుమతులు తీసుకొని కమర్షియల్ వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు స్థానికులు ఆరోపించారు. ఈ అక్రమ నిర్మాణం పై స్థానికులు ఎన్ని ఫిర్యాదులు చేసిన ఏసీపీ గిరిరాజ్ స్పందించకపోవడం విడ్డూరంగా మారిందని అక్రమ నిర్మాణదారునికి రాజకీయ నాయకుల, ప్రజాప్రతినిధుల అండదండలు వృష్కలంగా ఉండడంతో పూర్తిస్థాయిలో అవినీతిక ల్పడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు మల్లాపూర్ డివిజన్ లో ఆధిపత్యం వహించడంతో ఇంకేముంది నేను ఆడిందే ఆట.. నేను పాడిందే పాట అన్నట్లుగా అక్రమ నిర్మాణదారుడు తన వర్గాన్ని చూసుకొని జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి కొట్టారని అందులో భాగంగా ఈ అక్రమ నిర్మాణంలో హోటల్ నిర్వహిస్తున్నారని వాస్తవానికి అది స్టీల్ట్ లో పార్కింగ్ కు వదలకుండా వ్యాపారం చేస్తుంటే ఏసీపీ గిరిరాజ్ చర్యలు తీసుకోకుండా ఎందుకు మౌనంగా ఉన్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు డిప్యూటీ కమిషనర్ భారీగా లంచాలు తీసుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారా.? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణం పై పత్రికలలో కథనాలు వచ్చిన అక్రమ నిర్మాణదారుడు ప్రజా ప్రతినిధుల నాయకుల అండదండతో యదేచ్ఛగా నిర్మాణ పనులు కొనసాగిస్తూ స్టిల్ట్ హోటల్ నిర్వహిస్తూ రోడ్డుపైన పార్కింగ్ చేపిస్తూ వాహనాదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు.

### స్టిల్ట్ లో హోటల్ రోడ్డు మీద పార్కింగ్..

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలో వ్యాపారదారులకు నియమ నిబంధనలు అంటూ లేకుండా పోయాయి. వీళ్లకు అసలు ట్రేడ్ లైసెన్ ఏ ప్రతిపాదికన ఇస్తున్నారో అర్థం కాని పరిస్థితి ట్రేడ్ లైసెన్స్ జారీలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని పార్కింగ్ స్థలం లేకున్నా మామూళ్లు తీసుకొని ట్రేడ్ లైసెన్స్ జారీ చేయడం జిహెచ్ఎంసి అధికారులకు వెన్నతో పెట్టిన విద్యగా మారింది. లంచాలు ఇస్తే చాలు రహదారి మధ్యలో వ్యాపారానికి సైతం అనుమతులు ఇచ్చే విధంగా అధికారులు లంచాలకు మరిగారన్న విమర్శలు ఉన్నాయి.

మల్లాపూర్ డివిజన్ పరిధిలో మాణిక్చంద్ చౌరస్తా వెళ్లే రహదారిపై హోటల్ కు ఏ ప్రతిపాదికన అనుమతులు ఇచ్చారని స్టిల్ట్ లో వ్యాపారం చేసే వాళ్లకు అనుమతులు ఎలా ఇచ్చారని మరి పార్కింగ్ ఎక్కడ చేయాలో లైసెన్ జారీ చేసిన అధికారులు తెలుపితే బాగుంటుందని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన కాప్రా సర్కిల్ ఏసిపి గిరిరాజ్, డిప్యూటీ కమిషనర్ ముకుంద్ రెడ్డి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ స్పందించి ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# నేడు కొండగట్టుకు డిప్యూటీ సీఎం పవన్

## - పవన్ కళ్యాణ్ రాకతో భారీగా ఏర్పాట్లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** జనసేన చీఫ్, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శనివారం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోనున్నారు. దీంతో పవన్ కల్యాణ్ పర్యటన నేపథ్యంలో పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఏపీ పోలీసులు పవన్ పర్యటన షెడ్యూల్‌ను విడుదల చేశారు. వారాహి అమ్మవారి దీక్షలో పవన్ కల్యాణ్.. శనివారం ఉదయం 7 గంటలకు మాదాపూర్‌లోని తన నివాసం నుంచి రోడ్డు మార్గంలో కొండగట్టుకు బయల్దేరనున్నారు. ఉదయం 11 గంటలకు కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి ఆయన చేరుకోనున్నారు. గంటన్నర పాటు కొండగట్టు పుణ్యక్షేత్రంలో పవన్ గడపనున్నారు. ఆంజనేయస్వామికి పవన్ ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు కొండగట్టు నుంచి మాదాపూర్‌కు రోడ్డు మార్గంలో తిరిగి రానున్నారు. సాయంత్రం 4.30కు మాదాపూర్ చేరుకోనున్నారు. శనివారం రాత్రికి హైదరాబాద్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ బస చేయనున్నారు. పవన్ కల్యాణ్ చేపట్టిన వారాహి దీక్ష వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో గెలవడంతో పవన్ కల్యాణ్ జూన్ 26న వారాహి అమ్మవారి దీక్షను తీసుకున్నారు. 11 రోజుల పాటు నిష్టగా ఈ దీక్షను పవన్ కల్యాణ్ పాటించనున్నారు. పసుపు రంగు దుస్తుల్లో ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా ఉన్న పవన్ కల్యాణ్ ఫొటోలు చూసి ఫ్యాన్స్ పండుగ చేసుకుంటున్నారు. అయితే ఈ దీక్ష దుస్తుల్లో ఉన్న పవన్ కల్యాణ్ చెప్పులు వేసుకుని కనిపించడం చర్చనీయాంశంగా మారింది.

# ధర్మపురి శ్రీనివాస్ కన్నుమూత

## - ఉదయం 3 గంటలకు గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన శ్రీనివాస్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ, మాజీ మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మాజీ చీఫ్ డీ శ్రీనివాస్ ఈ ఉదయం కన్నుమూశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఉదయం మూడు గంటలకు తుది శ్వాస విడిచారు. చాలా కాలంగా వయసు సంబంధిత అనారోగ్యంతో ధర్మపురి శ్రీనివాస్ బాధపడుతున్నారు. ఈ ఉదయం సడెన్‌గా గుండెపోటు వచ్చి చనిపోయారు.

నిజామాబాద్‌లో 27 సెప్టెంబర్ 1948న జన్మించిన డీ శ్రీనివాస్, డీఎస్ రాష్ట్ర రాజకీయాలను శాసించారు. సామాన్య కార్యకర్తగా మొదలైన ఆయన రాజకీయ ప్రస్తానం ఎంపీ స్థాయి వరకు వెళ్లారు. 1989లో తొలిసారి నిజామాబాద్ నుంచి పోటీ చేశారు. అక్కడి నుంచి ఎదురన్నదే లేకుండా సాగింది డీఎస్ రాజకీయ ప్రభంజనం. 2004, 2009లో పీసీసీ చీఫ్‌గా ఉన్న డీఎస్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించారు. అప్పట్లో టీఆర్‌ఎస్‌తో పొత్తు కుదర్చడంలో ప్రధానంగా చర్చలు జరిపిందే ఈయనే. 1989, 1999, 2004లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. మొదట రూరల్ డెవలప్మెంట్, ఐ అండ్ పీఆర్ మంత్రిగా పని చేశారు. పీసీసీగా ఉన్నప్పుడు 2004 కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2004లో ఉన్నత విద్య, అర్బన్ లాండ్ సీలింగ్ మంత్రిగా సేవలు చేశారు. ఆంధ్రప్రదేశ్ విడిపోయి తెలంగాణ ఏర్పాటు కావడంతో 2015 నుంచి డీఎస్ కేసీఆర్‌తో నడిచారు. 2023లో మళ్లీ బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి సొంత గూడు కాంగ్రెస్‌లోకి వచ్చేశారు. అప్పటి నుంచి రాజకీయాల్లో యాక్టివ్‌గా లేకపోయినా అడిగితే సలహాలు ఇచ్చేవాళ్లు. ఆయన కాంగ్రెస్‌లో చేరేసరికి ఆరోగ్యం బాగా క్షీణించిపోయింది. డీ శ్రీనివాస్ ఫ్యామిలీ మొత్తం రాజకీయాల్లో ఉంది. అయితే వేర్వేరు పార్టీల్లో ఉన్నారు. డీఎస్‌కు ఇద్దరు కుమారుల్లో ఒకరు కాంగ్రెస్‌లో ఉంటే ఇంకొకరు బీజేపీలో ఉన్నారు. డీఎస్ చిన్న కొడుకు ధర్మపురి అరవింద్ బీజేపీలో కీలక నేతగా ఉన్నారు. ప్రస్తుతం నిజామాబాద్ ఎంగా కూడా ఉన్నారు. పెద్ద కుమారుడు సంజయ్ కాంగ్రెస్‌తో ట్రావెల్ అవుతున్నారు. ఆయన గతంలో నిజామాబాద్ మేయర్‌గా సేవలు అందించారు.

### కాంగ్రెస్ వీరవిధేయుడు

డీఎస్ అంటే కాంగ్రెస్‌లో ఢిల్లీ పెద్దలు కూడా గుర్తు పడతారు. పార్టీ విధేయుడిగా గుర్తింపు తెచ్చుకున్న డీఎస్ అనివార్య కారణాలతో పార్టీని వీడాల్సి వచ్చింది. 2015లో ఎమ్మెల్సీ ఇవ్వలేదని కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్‌ఎస్లో చేరారు. అక్కడ 2016-2022 వరకు రాజ్యసభ సభ్యుడు అయ్యారు. అనంతరం అక్కడ కూడా కేసీఆర్‌తో పొసగకపోవడంతో మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. ఏ పార్టీతో తన రాజకీయా ప్రస్తానం ప్రారంభమైందో ఆ పార్టీలోనే తుది శ్వస విడిచారు.

# యాదగిరిగుట్టపై రాజు చేతివాటం

## భక్తులకు దర్శనం చేపిస్తానని డబ్బులు తీసుకొని ఫ్రీ లైన్లో పంపించిన వైనం

- ఈవోకు ఫిర్యాదు చేసిన భక్తులు
- వెంటనే స్పందించి టెండర్ రద్దుకు నోటీసులు జారీ
- భక్తులను నిర్లక్ష్యం చేసిన మోసం చేసిన చర్యలు తప్పవు: ఈవో భాస్కర్



**యాదాద్రి (ప్రశ్న న్యూస్)** దైవ సన్నిధిలో కూడా కొంతమంది కేటుగాళ్లు భక్తులను మోసం చేయడం ప్రారంభించినారు. అందులో భాగంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకుందామని 43 మంది భక్తులు గుట్ట పైకి వచ్చారు. ఉదయం 11:00గంటల సమయము నందు భక్తుడు సుధాకర్ రావు హైదరాబాద్ నుండి మిని బస్సు కట్టుకొని యాదగిరిగుట్టకు వచ్చిన్నారు వారందరు రూ.150-00 దర్శనం టిక్కెట్స్ తీసికొని రాగా గోల్డెన్ క్యూ లైన్ నందు గల కొబ్బరి కాయలు కొట్టు ప్రదేశం వద్ద ఉన్న వ్యక్తి అ టిక్కెట్స్ తీసుకొని సర్వదర్శనం క్యూ లైన్ లో పంపించారు. మహద్వారం వద్ద గల ఎస్.పి.ఎఫ్ సిబ్బందికి తెలియజేయగా వెంటనే ఎస్.పి.ఎఫ్ సిబ్బంది సి.సి కెమెరా ఫుటేజి పరిశీలించగా వెంకటేష్ అనే వ్యక్తి భక్తుల నుండి టిక్కెట్స్ వసూలు చేయుచున్నట్లుగా స్పష్టమైయున్నది. తదుపరి ఎస్.పి.ఎఫ్ సిబ్బంది గోల్డెన్ క్యూ లైన్ వెళ్ళి తనిఖీ చేయగా వెంకటేష్ అనే వ్యక్తి అర్థ భాగం కొబ్బరి చిప్పలు సేకరణ కాంట్రాక్టర్ వద్ద పని చేయు రాజు వద్ద టిక్కెట్స్ ఉన్నవని గుర్తించి ఆ టిక్కెట్స్ స్వాధీనం చేసుకొని అ వ్యక్తి భక్తుల నుండి టిక్కెట్స్ వసూలు చేస్తూ వాటిని తిరిగి విక్రయించుటకు ప్రయత్నించి దేవస్థానమునకు ఆర్థిక నష్టం కలిగించి అవకతవకలకు పాల్పడినందులకు గాను టంటం వెంకటేష్ కొబ్బరి చిప్పలు సేకరణ కాంట్రాక్టర్ వద్ద పని చేయు సిబ్బందిపై తగు విచారణ జరిపి చట్టపరమైన చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనకు కారణమైన సదరు కాంట్రాక్టర్ బిట్టు కిషోర్ వారికి టెండరు రద్దు చేయుటకు తగు నోటిస్ జారి చేయడమైనదని ఈవో తెలిపారు. గుట్ట కొచ్చే భక్తులు ఎవరైనా సరే ఉచిత దర్శనాలు, బ్రేక్ దర్శనాలు, 150 రూపాయల టికెట్లు, దేవస్థానం నందు లభ్యమవుతున్నాయని, మధ్యవర్తులను నమ్మి ఎవరు మోసపోవద్దని ఈవో భాస్కర్ తెలిపారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు పరిచయం లేని వ్యక్తులకు వస్తువులు కానీ డబ్బులు కానీ ఇవ్వవద్దని ఆలయ అధికారులు తెలిపారు.

# న్యాయస్థానం పేరుపై అక్రమ నిర్మాణాలు

- కోర్టునే పక్కదారి పట్టిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- మల్కాజిగిరిలో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాల దందా
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఏసిపి శ్రీనివాస్ యాదవ్, సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్
- అధికారుల అవినీతికి ప్రజాప్రతినిధుల అండదండలు
- మల్కాజ్గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతికి హద్దే లేదా.?



**మల్కాజిగిరి(ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఏసీపీ శ్రీనివాస్ యాదవ్ కనుసైగల్లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. కానీ అధికారులు మాత్రం కేవలం కొన్నిటిపైనే చర్యలు తీసుకుంటున్నారు. దీని వెనక గల మర్మం అధికారులకే తెలియాలి. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ నిర్మాణాలు సాగుతూనే ఉంటాయి కానీ మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని అధికారుల రూటే వేరు. గతంలో నోటీసులు ఇవ్వకుండానే కాలయాపన చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పుడు మాత్రం విచ్చలవిడిగా నోటీసులు ఇస్తున్నారు. కానీ వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఎందుకో అర్థమయిందా వాటిపై వీళ్లకు కావలసినంత మాముళ్లు రాలేదన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చిన తర్వాత అధికారులు ఎందుకు స్పందించడం లేదు అనే విషయంపై లోతుగా ఆరాధిస్తే తెలిసిన విషయాల ఉన్నత అధికారులు కూడా అవాక్కవుతున్నారు. సర్కిల్ పరిధిలోని అధికారులు నోటీసులు జారీ చేసిన వెంటనే సంబంధిత నిర్మాణదారులకి కోర్టుకి వెళ్ళమని సలహా ఇస్తున్నారట తద్వారా అక్రమ నిర్మాణంపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే విషయం న్యాయస్థానం పరిధిలో ఉంది కాబట్టి దీనిపై చర్యలు తీసుకోవడం లేదని టౌన్ ప్లానింగ్ అధికారులే కుంటి సాకులు చెబుతున్నారు. కానీ నిజానికి న్యాయస్థానం అక్రమ నిర్మాణం చేపట్టే వారికి ఎలాంటి వెసులుబాటు ఇవ్వడం లేదు కానీ టౌన్ ప్లానింగ్ అధికారులు లాలూచీ పడటం కారణంగా అక్రమ నిర్మాణాలు మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో యదేచ్ఛగా సాగుతున్నాయి. తద్వారా జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ఇంత స్థాయిలో అక్రమ నిర్మాణాలు సాగుతున్న కూడా విజిలెన్స్ అధికారులైన, అవినీతి నిరోధక శాఖ వీటిని అదుపు చేయలేకపోవడానికి గల కారణాలు అంతుచిక్కడం లేదు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో సాగుతున్న అక్రమ నిర్మాణాలకు ఉదాహరణ మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని వినాయక నగర్ 137 వ డివిజన్ లోని వినాయక నగర్ రహదారిపై వెలుస్తున్న ఈ అక్రమ కట్టడాల వెనుక అధికారుల లాలూచీతనం స్పష్టంగా కనిపిస్తోంది. ఇక వివరాల్లోకి వెళ్తే వినాయక నగర్ 137 వ డివిజన్ వినాయక నగర్ రహదారిపై ఇంటి నెంబర్ 29-1005, 29-1006, 29-1007 తో ఇంటి అనుమతులు కోసం నిర్మాణదారుడు అర్జీ చేసుకున్నాడు కానీ ఇంటి అనుమతులు మంజూరు కాకముందే బహుళ అంతస్తుల నిర్మాణం యదేచ్ఛగా సాగించేశాడు. అసలే అది వినాయక నగర్ రహదారి కావడంతో పైగా ఈ సర్వే నంబర్ 278 ప్రభుత్వ భూమి కావడం కారణంగా వీటిపై ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులు అందుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు హుటాహుటిన నోటీసులు జారీ చేశారు. ఫిర్యాదు అందుకున్న అధికారులు ఇన్స్పెక్షన్ చేసే సమయానికే అక్కడ యదేచ్ఛగా నిర్మాణం చేపడుతున్నారు. మూడు ఇంటి నెంబర్లపై వేర్వేరుగా అనుమతులు కోసం అర్జీ చేసుకున్న నిర్మాణదారుడు ఏకంగా ఎలాంటి అనుమతులు లేకుండానే వాణిజ్య సముదాయం నిర్మించడం మనకు ఆశ్చర్యకరం కానీ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ విషయం ముందే తెలుసు ఎందుకంటే వాళ్ళ సహకారంతోనే వాళ్ళ చేతులు తడిపే నిర్మాణదారుడు నిర్మాణ పనులు ప్రారంభించారని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇంత పెద్ద ఎత్తున వాణిజ్య సముదాయం నిర్మాణం చేసిన తర్వాత కూడా అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు అంటే అధికారుల కు లంచాలపై ఎంత వ్యామోహం ఉందో ఉన్నత అధికారుల అర్థం చేసుకోవాలి. సంబంధిత నిర్మాణదారుడుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఆర్డర్ తెచ్చుకోవాలని సలహా కూడా ఇచ్చి వెళ్లారట మన టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది. అధికారుల సలహా పాటించి అక్రమ నిర్మాణదారుడు హైకోర్టుని ఆశ్రయించిన కూడా హైకోర్టు ఎలాంటి వెసులుబాటు ఇవ్వలేదు. అయిన కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణం పై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా మరొక నోటీసు జారీ చేసి మరల న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సలహా కూడా ఇచ్చారట అంటే మన టౌన్ ప్లానింగ్ అధికారులకు ప్రభుత్వం ఇచ్చే జీతాల కంటే తీసుకున్న లంచాల పైనే ఎక్కువ విశ్వాసం. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వద్ద నుండి జీతాలు తీసుకుంటున్న అధికారులు అక్రమ నిర్మాణానికి అండగా ఎందుకు నిలబడుతున్నారు.? ఇలాంటి లంచగొండి అధికారులను కట్టడి చేసే విజిలెన్స్ విభాగము, అవినీతి నిరోధక శాఖ అధికారులు వీటిపై ఎందుకు దృష్టి సారించడం లేదు.? అనే సందేహం సామాన్య ప్రజలకు అంతుచిక్కడం లేదు. న్యాయస్థానం పేరుతో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు సాగిస్తున్న వ్యవహారం కేవలం ఇదొక్కటే కాదు మరెన్నో ఇలాంటి అవినీతి బాగోతాలు మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఉన్నాయి. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్, విజిలెన్స్ అధికారులు వీటిపై సమగ్ర విచారణ చేస్తే అవినీతిలో లోతుగా కూరుకుపోయిన అవినీతి అధికారులు పంతం పట్టే అవకాశం ఉంది.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588